గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 171, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, ఆదివారం - 28- జూలై - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## వికసిత్ భారత్-2047 సాధించడానికి రాష్ట్రాలు క్రియాశీల పాత్ర పోషిస్తాయి



వివరాలు 2లో..

## పర్సనల్ లోన్ యాప్ ద్వారా 20 కోట్ల మోసం.. కేరళ మహిళా టెకీ అరెస్ట్



త్రిస్సూర్: కేరళకు చెందిన దన్య మోహన్ అనే మహిళా టెకీ .. పర్సనల్ లోన్ యాప్ ద్వారా సుమారు 20 కోట్ల మేర ఆర్థిక నేరానికి పాల్పడింది. మణప్పురం కంపెనీకి చెందిన పర్సనల్ లోన్ యాప్ ద్వారా ఆమె డబ్బును కాజేసింది. ఓ ఫేక్ లోన్ అకౌంట్ క్రియేట్ మిగతా..2లో

## కాళ్లు, చేతులు విరిచినా బుద్ధిమారదా?..
## అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

బీఆర్ఎస్ పాలనలో అనేక పథకాల్లో భారీ ఎత్తున అవినీతి జరిగింది

కిలోల లెక్కన చీరలు తీసుకువచ్చి ఆడబిడ్డలను మభ్యపెట్టారు గత బీఆర్ఎస్ సర్కార్



వివరాలు 2లో..

హైదరాబాద్: బడ్జెట్‌లో అప్పుల లెక్కలు చెబుతున్న హరీశ్‌రావు.. వారి హయాంలో అమ్ముకున్న లెక్కలు చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలన నిజాయితీగా సాగి ఉంటే మిగతా..2లో

## బహిష్కరణకు గురైన వ్యక్తి దేశానికి హెూంమంత్రిగా ఉండడం విచిత్రం



అమిత్ షా, శరద్ పవార్ మధ్య మాటల యుద్ధం

అవినీతిపరుల ముఠా నాయకుడు అంటూ శరద్ పవార్ పై అమిత్ షా వ్యాఖ్యలు

మన దేశం ఎలాంటి వ్యక్తుల చేతిలో ఉందో ఆలోచించుకోవాలన్న శరద్ పవార్

## జగన్ దూకుడుకు
# షర్మిల బ్రేకులు ?

- వైఎస్ జగన్ కి జాతీయ స్థాయిలో ఏకైక ఆప్షన్
- షర్మిలను లైట్ తీసుకున్న పాపానికి వైసీపీ భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది
- ముఖ్యంగా వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్ గా ఉన్న రాయలసీమలో షర్మిల ఫ్యాక్టర్ బాగా పనిచేసింది
- వైసీపీ అధినాయకత్వం ఇండియా కూటమి వైపు మొగ్గింది
- చంద్రబాబుకు ఈ రోజున ఎన్డీయేలో ముఖ్య స్థానం ఉన్నా రాజకీయాలు ఎపుడు ఎలా ఉంటాయో తెలియదు



అమరావతి : వైఎస్ జగన్ కి జాతీయ స్థాయిలో ఏకైక ఆప్షన్ గా ఉన్న ఇండియా కూటమిలోకి ప్రవేశించకుండా సొంత చెల్లెలే అడ్డు పడుతోందా అంటే జరుగుతున్న పరిణామాలు షర్మిల జగన్ మీద కక్ష కట్టినట్లుగా చేస్తున్న విమర్శలు చూస్తే అదే అర్థం అవుతోంది. ఆమె ఏపీ రాజకీయాల్లో రాణించాలని చూస్తున్నారు. అందుకే తెలంగాణాలో పార్టీ పెట్టినా ఆమె ఏపీకి ఎన్నికల వేళ షిఫ్ట్ అయ్యారు.

2లో

## మీడియా.. నోట్ దిస్ పాయింట్.. కేసీఆర్ ఎట్



'మీడియా పాయింట్' మంచి వక్త కావడంతో సభలు, సమావేశాలే కాక మరేదైనా ప్రత్యేక సందర్భాల్లో కేసీఆర్ ప్రసంగం ప్రత్యర్థులనూ ఆకట్టుకుంటుంది

హైదరాబాద్ : మీడియా.. నోట్ దిస్ పాయింట్.. కేసీఆర్ ఎట్ మీడియా పాయింట్ తెలంగాణ ఉద్యమ సమయంలో.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత.. బీఆర్ఎస్ కు ఆ పార్టీ అధినేత కేసీఆర్ కు తెలుగు మీడియాతో అనేక విధాలుగా సంబంధం ఉంది. ఉమ్మడి ఏపీ ఉండగా.. కొన్ని గుల పత్రికలు, కొన్ని కుల పత్రికలు అని విమర్శించినా, ఉద్యమానికి మద్దతు ఇవ్వడం లేదని నిందించినా.. తెలంగా ణకు సీఎం అయ్యాక మిగతా..2లో

- 7 లక్షల కోట్ల అప్పుపై హరీశ్ రావు క్లారిటీ... అమ్మిన విషయాలు చెప్పాలని రేవంత్ రెడ్డి కౌంటర్
- రూ.7 లక్షల కోట్ల అప్పులు అని బురద జల్లుతున్నారని విమర్శ
- తమ ప్రభుత్వం ఏర్పడేనాటికి రూ.72 వేల కోట్ల అప్పులు వచ్చాయన్న హరీశ్ రావు
- మొత్తంగా తాము చేసిన అప్పులు రూ.4 లక్షలకు పైగా ఉన్నాయని వెల్లడి
- అప్పులతో పాటు కట్టిన ప్రాజెక్టుల గురించి చెప్పాలన్న ముఖ్యమంత్రి
- అప్పుల లెక్కలు చెప్పి... అమ్మకాల లెక్కలు చెప్పడం లేదన్న రేవంత్ రెడ్డి

## అప్పుల లెక్కలు చెప్పి...
# అమ్మకాల లెక్కలు చెప్పడం లేదు




హైదరాబాద్: అప్పుల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వంపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బురదజల్లే ప్రయత్నం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మిగతా..2లో

## అది శ్వేతపత్రం కాదు.. సాకుల పత్రం...



2లో

చంద్రబాబు విడుదల చేసిన శ్వేతపత్రం 30 పేజీలకు పైన ఉంది

టీడీపీ ఇచ్చి హామీలకు రూ.2.50 లక్షల కోట్లు కావాలి

సమస్యలు చెప్పి చేతులెత్తేసి వెళ్లిపోయినట్లు ఉందని ఎద్దేవా

అమరావతి: ఏపీ ఆర్థిక శ్వేతపత్రంపై మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విమర్శలు

## హైదరాబాద్‌కు రూ.10 వేల కోట్లిచ్చాం... కిషన్ రెడ్డి ఏం తెచ్చారో చెప్పాలి



- హైదరాబాద్ నగరానిక స్మార్ట్ సిటీ నిధులు తీసుకు రావాలన్న మంత్రి
- కేంద్రం నిధులు ఇవ్వలేదంటే... బీజేపీ వాళ్లు మా దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తున్నారని ఆగ్రహం
- రైతాంగాన్ని కాపాడే బాధ్యతను కాంగ్రెస్ తీసుకుంటుందని హామీ

## ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ.. సీఎం



హైదరాబాద్ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగర నడిబొడ్డు ఓల్డ్ సిటీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అది ఓల్డ్ సిటీ కాదని.. ఒరిజినల్ సిటీ అని అభివర్ణించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఓల్డ్ సిటీని మోసం చేసిందని.. పాతబస్తీకి మెట్రో తీసుకురావడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. పాత బస్తీలో మెట్రో నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని.. ఈ మేరకు నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీతో చర్చలు జరుపుతున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని ఈ సంరద్భంగా రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. హైటెక్ సిటీ నుండి ఎయిర్ పోర్టుకు మొత్తం 32 కిలో మీటర్ల మెట్రో నిర్మాణానికి గత ప్రభుత్వం టెండర్లు పిలిించిందని.. కేవలం సిరాస్థి సంస్థలకు

# సూపర్ సిక్స్ ఇంక కష్టమేనా ?

బాబుకు ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి తెలియదా అన్న చర్చ

సూపర్ సిక్స్ ని తాము అధికారంలోకి వస్తే అమలు చేస్తామని గట్టిగా ఒకటికి పదిసార్లు చెప్పింది

ఈ రోజునే రాష్ట్ర పరిస్థితి బాగా లేదు అన్నది బాబుకు తెలిసి వచ్చిందా అన్న ప్రశ్నలూ

ముఖ్యమంత్రి చంద్రబాబు నిండు అసెంబ్లీలో సూపర్ సిక్స్ హామీల విషయంలో ఆవేదన ఉందని అన్నారు




అమరావతి: ఏపీలో సూపర్ సిక్స్ పేరుతో హామీలు ఇచ్చి టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చింది. సూపర్ సిక్స్ ని తాము అధికారంలోకి వస్తే అమలు చేస్తామని గట్టిగా ఒకటికి పదిసార్లు చెప్పింది. ముఖ్యంగా మహిళలను, రైతులను యువతను టార్గెట్ చేసుకుని మిగతా..2లో

## మరో ఘనతను అందుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్



2లో

1982లో ప్రారంభమైన వైజాగ్ స్టీల్ ప్లాంట్

1990 నుంచి పూర్తి స్థాయిలో కార్యకలాపాలు

ఇప్పటివరకు 100 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి

అమరావతి : విశాఖ స్టీల్ ప్లాంట్ మరో విశిష్టత అందుకుంది. ఇప్పటివరకు 100 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి చేయడం ద్వారా రికార్డు సాధించింది. కేంద్ర ప్రభుత్వ అధీనంలోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (విశాఖ స్టీల్ ప్లాంట్) ప్రారంభం నుంచి ఇప్పటివరకు 100 మిలియన్ టన్నుల మిగతా..2లో

# ఓల్డ్ సిటీ కాదు..ఒరిజినల్ సిటీ.. సీఎం

మొదటి పేజి తరువాయి

శనివారం అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అది ఓల్డ్ సిటీ కాదని.. ఒరిజినల్ సిటీ అని అభివర్ణించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఓల్డ్ సిటీని మోసం చేసిందని.. పాతబస్తీకి మెట్రో తీసుకురావడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. పాత బస్తీలో మెట్రో నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని.. ఈ మేరకు నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీతో చర్చలు జరుపుతున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. హైటెక్ సిటీ నుండి ఎయిర్ పోర్టుకు మొత్తం 32 కిలో మీటర్ల మెట్రో నిర్మాణానికి గత ప్రభుత్వం టెండర్లు పిలిచిందని.. కేవలం సిరాస్థి సంస్థలకు మేలు చేసేందుకే ఆ మార్గంలో మెట్రో నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధమైందని ఫైర్ అయ్యారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ ఎయిర్ పోర్టుకు మంచి రోడ్లు ఉన్నాయని.. మెట్రో అవసరం లేని మార్గాల్లో నిర్మాణానికి టెండర్లు పిలిచారని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మా ప్రభుత్వం ప్రజల అవసరం, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎల్బీ నగర్ నుండి ఎయిర్ పోర్టు వరకు మెట్రో నిర్మించనుందని స్పష్టం చేశారు. పాతబస్తీ ప్రజలకు మేలు కలిగేలా చాంద్రాయణగుట్ట మీదుగా మెట్రో నిర్మాణం చేపడుతామని తెలిపారు. రాష్ట్రంలో రెండో దశ మెట్రో నిర్మాణనికి నిధులు కోరితే కేంద్రం రూపాయి ఇవ్వలేదని మండిపడ్డారు. కేంద్రం సహకరించకున్నా సరే పాతబస్తీ, ఎయిర్ పోర్టు మెట్రోను కచ్చితంగా నిర్మించి తీరుతామని తేల్చి చెప్పారు.

# మరో ఘనతను అందుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్

మొదటి పేజి తరువాయి

ఇప్పటివరకు 100 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి చేయడం ద్వారా రికార్డు సాధించింది. కేంద్ర ప్రభుత్వ అధీనంలోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (విశాఖ స్టీల్ ప్లాంట్) ప్రారంభం నుంచి ఇప్పటివరకు 100 మిలియన్ టన్నుల (10 కోట్ల టన్నుల) అమ్మకానికి అవసరమైన ఉక్కు ఉత్పత్తి చేసింది. ఈ ఉక్కు పరిశ్రమ 1982 ఫిబ్రవరి 18న కార్యకలాపాలు ప్రారంభించింది. 1990లో పూర్తిస్థాయిలో ఉత్పత్తిని ప్రారంభించింది. ఇవాళ 100 మిలియన్ టన్నుల మైలురాయిని అధిగమించింది. స్పెషల్ స్టీల్, రీబార్స్, ప్రొడక్ట్ మిక్స్, ప్లెయిన్ రౌండ్స్, ఫోర్జ్ డ్ రౌండ్స్, వైర్ రాడ్ కాయిల్స్ వంటి ఉత్పత్తులను విశాఖ స్టీల్ ప్లాంట్ అందిస్తోంది. ఏడాదికి 7.2 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలని విశాఖ స్టీల్ ప్లాంట్ లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, ముడి సరుకు కొరత వేధిస్తోంది. అందుకే కొంతకాలంగా, ఒకటో బ్లాస్ట్ ఫర్నెస్ ను నిలిపివేసి... కేవలం 2, 3వ బ్లాస్ట్ ఫర్నెస్ లతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి విశాఖ పర్యటన సందర్భంగా స్టీల్ ప్లాంట్ ను సందర్శించారు. ప్లాంట్ స్థితిగతులను స్వయంగా పరిశీలించిన ఆయన... ప్రధాని మోదీని ఒప్పించి, స్టీల్ ప్లాంట్ కు అవసరమైన మేర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### వికసిత్ భారత్-2047 సాధించడానికి

# రాష్ట్రాలు క్రియాశీల పాత్ర పోషిస్తాయి

ఢిల్లీ : భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యాన్ని సాధించడం భారతీయులందరి ఆశయమని, దీన్ని సాధించటానికి రాష్ట్రాలు క్రియాశీల పాత్ర పోషిస్తాయని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం అన్నారు. ఆయన అధ్యక్షతన జరుగుతున్న నీతి ఆయోగ్ 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో మోడీ ఈ విధమైన వ్యాఖ్యలు చేశారని నీతి ఆయోగ్ ఎక్స్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొంది. ఈ సమావేశం 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంపై దృష్టి సారిస్తుంది. రాష్ట్రాలు ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉంటాయి. ప్రజలు అభివృద్ధి చెందిన దేశాన్ని చూడటానికి ఆతృతగా ఉన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి కేంద్రం-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకారం అవసరం. అలాగే, భారతీయుల ఆశ నెరవేరడానికి ప్రతి రాష్ట్రం క్రియాశీలక పాత్ర పోషించాలని అన్నారు. ఇంకా సమావేశంలో గ్రామీణ, పట్టణ జనాభా రెండింటికీ జీవన నాణ్యతను మెరుగుపరిచే అంశాలపై కూడా చర్చించారు

## పర్సనల్ లోన్ యాప్ ద్వారా

# 20 కోట్ల మోసం.. కేరళ మహిళా టెకీ అరెస్టు

మొదటి పేజి తరువాయి

పర్సనల్ లోన్ యాప్ ద్వారా సుమారు 20 కోట్ల మేర ఆర్థిక నేరానికి పాల్పడింది. మణప్పురం కంపెనీకి చెందిన పర్సనల్ లోన్ యాప్ ద్వారా ఆమె డబ్బును కాజేసింది. ఓ ఫేక్ లోన్ అకౌంట్ క్రియేట్ చేసిన ఆ మహిళ.. ఆ అకౌంట్‌కు డబ్బును ట్రాన్స్‌ఫర్ చేసి.. ఆ తర్వాత తన స్వంత బ్యాంక్ అకౌంట్లకు బదిలీ చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మణప్పురం కాంప్‌టెక్ కంపెనీలో మేనేజర్‌గా ఆమె కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత ఆ కంపెనీలోనే అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా ప్రమోట్ అయ్యింది. దీని ద్వార ఆ కంపెనీకి చెందిన పూర్తి డేటాను ఆమె యాక్సిస్ చేసుకున్నది. ఇక లోన్ యాప్ ద్వారా ఇన్‌స్టాంట్ లోన్ పద్ధతిలో డబ్బును కాజేసింది. మహిళా టెకీ దన్య మోహన్ తన వద్ద ఉన్న డబ్బును తన భర్తకు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే ఆమె ఒంటరిగానే నేరానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇదేమీ వ్యవస్థీకృత నేరం కాదు అని పోలీసులు భావిస్తున్నారు. భర్తకు సుమారు 40 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు ఆధారాలు ఉన్నాయని, దీన్ని పరిశీలించాని ఓ విచారణాధికారి తెలిపారు. లోన్ అకౌంట్‌ను క్రియేట్ చేసుకున్న నిందితురాలు.. తన వ్యక్తిగత అకౌంట్లకు మనీని ట్రాన్స్‌ఫర్ చేసింది. అనుమానాలు రాకుండా ఉండేందుకు డేటాను డిలీట్ చేసింది.యాప్‌కు యాక్సిస్ ఉన్న ఆమె.. డిజిటల్ సాక్ష్యాలు లేకుండా చేసింది. అయితే ఈ కేసులో విచారణ కోసం సర్వర్ రికార్డులను పోలీసులు పరిశీలించనున్నారు. బ్యాంక్ స్టేట్మెంట్లతో పాటు యాప్‌కు చెందిన డేటాను సేకరించనున్నారు. పర్సనల్ లోన్ యాప్‌ను కంపెనీ డిజైన్ చేసింది. సుమారు 5 లక్షల వరకు తక్షణ రుణ సౌకర్యం కల్పించే రీతిలో ఆ యాప్‌ను డెవలప్ చేశారు. జూలై 23వ తేదీ వరకు నిందితురాలు దన్య మోహన్ అనుకున్నట్లే సాగింది. కానీ అప్లికేషన్ విషయంలో పై అధికారి ఒకరు ఆమెకు సమన్లు జార ఈచేశారు. 80 లక్షల లావాదేవీకి చెందిన అనుమానాలు రావడంతో ఆమె గురించి ఆరా తీశారు. ఆ బదిలీ గురించి ప్రశ్నించగా ఆమె సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నది. కంపెనీకి దొరికినట్లు తెలియగానే ఆమె తన ఫోన్‌ను స్విచాఫ్ చేసి పరారీ అయ్యింది. అలువాలో ఆమె లాస్ట్ లొకేషన్ దొరికింది. పలు బృందాలు పోలీసులు ఆమె కోసం వెతికారు. ఆమెకు మెడికల్ టెస్ట్ చేశారు. త్రిస్సూర్‌కు విచారణ నిమిత్తం తీసుకువచ్చారు. కోర్టులో ఆమెను హాజరుపరచనున్నారు.


# బహిష్కరణకు గురైన వ్యక్తి దేశానికి హెూంమంత్రిగా ఉండడం విచిత్రం

ఢిల్లీ : కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తనపై చేసిన వ్యాఖ్యల పట్ల ఎన్సీపీ అధినేత శరద్ పవార్ తీవ్రంగా స్పందించారు. దేశంలోని అవినీతిపరులకు నేనొక ముఠా నాయకుడ్ని అంటూ అమిత్ షా నాపై విమర్శలు చేశారు... కానీ గతంలో ఓ కేసులో సుప్రీంకోర్టు అమిత్ షాను రెండేళ్లు గుజరాత్ నుంచి బహిష్కరించింది... అలాంటి వ్యక్తి ఇప్పుడు దేశానికే హెూంమంత్రిగా ఉండడం విచిత్రం అని శరద్ పవార్ వ్యాఖ్యానించారు. చట్టాన్ని దుర్వినియోగం చేశారన్న కేసులో అమిత్ షాను సుప్రీంకోర్టు రెండేళ్లు బహిష్కరించింది నిజం కాదా? మన దేశం ఎలాంటి వ్యక్తుల చేతిలో ఉందో ఒక్కసారి ఆలోచించుకోవాలి... ఇటువంటి వ్యక్తులు దేశాన్ని అవినీతి మార్గంలోనే నడిపిస్తారు అంటూ శరద్ పవార్ ధ్వజమెత్తారు. గతంలో సంచలనం సృష్టించిన సొహ్రాబుద్దీన్ ఎన్ కౌంటర్ కేసులో సుప్రీంకోర్టు అమిత్ షాను రెండేళ్ల పాటు గుజరాత్ నుంచి బహిష్కరించింది. ఈ అంశాన్నే శరద్ పవార్ విమర్శనాస్త్రంగా మలుచుకున్నారు.

## హైదరాబాద్‌కు రూ.10 వేల కోట్లిచ్చాం...

# కిషన్ రెడ్డి ఏం తెచ్చారో చెప్పాలి

హైదరాబాద్ : హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాల కోసం రాష్ట్ర బడ్జెట్?లో రూ.10 వేల కోట్లు కేటాయించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నగర అభివృద్ధికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిధులు కేటాయించినట్లు చెప్పారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు



ఆయన ధన్యవాదాలు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి భాగ్యనగరం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారని, కానీ ఒక్క రూపాయి తీసుకురాలేదని మండిపడ్డారు. గతంలో స్మార్ట్ సిటీ వస్తే కరీంనగర్‌కు ఇచ్చారని, ఇప్పుడు హైదరాబాద్ నగరానికి స్మార్ట్ సిటీ నిధులు తీసుకు రావాలన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కిషన్ రెడ్డి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని నిలదీశారు. కేంద్రం నిధులు ఇవ్వలేదని చెబుతుంటే బీజేపీ వాళ్ళు మా దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలోనే ఎల్లంపల్లి పూర్తయిందన్నారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టకపోవడంతో మనకు నష్టం జరిగిందన్నారు. బీఆర్ఎస్ నేతలు నిన్న విహారయాత్రకు వెళ్లినట్లుగా కాళేశ్వరం వెళ్లారన్నారు. రాష్ట్ర రైతాంగాన్ని కాపాడే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కిషన్ రెడ్డి అఖిలపక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకవెళ్తామంటే తాము సిద్ధమన్నారు. హైదరాబాద్ నగరానికి కేంద్రం ఏం ఇస్తుందో చెప్పాలన్నారు. బీసీ రిజర్వేషన్లకు ఇబ్బందులు లేకుండానే గ్రామపంచాయతీ ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, అందుకు నిరసనగా నీతి అయోగ్ సమావేశానికి హాజరు కావడం లేదన్నారు.

# సూపర్ సిక్స్ ఇంక కష్టమేనా ?

మొదటి పేజి తరువాయి



సూపర్ సిక్స్ ని తాము అధికారంలోకి వస్తే అమలు చేస్తామని గట్టిగా ఒకటికి పదిసార్లు చెప్పింది. ముఖ్యంగా మహి ళలను, రైతులను యువతను టార్గెట్ చేసుకుని పలు హామీలను టీడీపీ కూటమి గుప్పించింది. అయితే టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ హామీల విషయంలో అయితే సందిగ్ధత సందేహాలు అనేకం కలుగుతున్నాయి. / వాటికి తెర దించేలా అన్నట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిండు అసెంబ్లీలో సూపర్ సిక్స్ హామీల విషయంలో ఆవేదన ఉందని అన్నారు. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే భయం కలుగుతోందని ఆయన అన్నారు. దాంతో పాటు ప్రజలు అన్ని విషయాలూ అర్థం చేసుకోవాలని ఒక విన్నపం చేశారు. దాంతో సూపర్ సిక్స్ హామీల విషయంలో కూటమి ప్రభుత్వం ఆలోచనలు ఏమిటి అన్నది క్లారిటీ వచ్చింది అని అంటున్నారు. ఏపీలో ఆర్థిక పరిస్థితి బాగా లేనందువల్ల సూపర్ సిక్స్ హామీల విషయంలో ఆవేదన తప్ప ఆచరణ ఇప్పట్లో ఉండదనే సందేశాన్ని పరోక్షంగా చంద్రబాబు ప్రజలకు పంపించారు అని అంటున్నారు. సూపర్ సిక్స్ హామీల మీద మంత్రులు అయితే త్వరలో అమలు చేస్తామని ఇప్పటిదాకా చెబుతూ వచ్చారు. ఇలా ఎంతకాలమని అన్నట్లుగా చంద్రబాబు ఈ అయోమయానికి గందరగోళానికి తెర దించే ప్రయత్నం చేశారా అన్న చర్చ అయితే సాగుతోంది. నిజానికి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలీ అంటే రాష్ట్ర ఖజానా సరిపోదు. అప్పుల కుప్పలు అవుతాయి. అన్ని పథకాలూ ఠంచనుగా అమలు చేస్తే కనుక అదనంగా రెండు లక్షల కోట్ల రూపాయలు ఖర్చు ఏటా అవుతాయని అంటున్నారు. ఏపీలో బడ్జెట్ చూస్తే ఏ మాత్రం సహకరించే పరిస్థితి లేదు అన్నది తెలుస్తుంది. దాంతో ఆదిలోనే అసలు వాస్తవాలు చెబితే బాగుంటుంది అన్నట్టుగా చంద్రబాబు ముందే నిజం చెప్పారని అంటున్నారు. అయితే ఈ విషయంలో చంద్రబాబు కాస్తా నిజాయతీ ప్రదర్శించినా ఆయన ఏమీ కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నేత కాదు, ఇపుడు నాలుగవ సారి ఆయన ఏపీకి సీఎం గా ఉన్నారు. దానికంటే ముందు ఆయన మూడు సార్లు సీఎం గా చేశారు. మరి బాబుకు ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి తెలియదా అన్న చర్చ వస్తోంది. ఆయన అన్నీ తెలిసే ఈ హామీలు ఇచ్చారు కాబట్టి అమలు చేయాల్సిందే అని కూడా అంటున్న వారూ ఉన్నారు. ఈ రోజునే రాష్ట్ర పరిస్థితి బాగా లేదు అన్నది బాబుకు తెలిసి వచ్చిందా అన్న ప్రశ్నలూ వస్తున్నాయి. ఆర్థిక పరిస్థితి బాగు లేదని బాబుకు 2014 నుంచి 2019 దాకా ముఖ్యమంత్రిగా చేసినపుడే తెలుసు కదా అన్న చర్చ కూడా వస్తోంది. బాబు 2014లో విభజన ఏపీకి తొలిసారి సీఎం అయినపుడే లక్ష కోట్ల అప్పుతో ఏపీ ఖజానా దక్కింది. దాని మీద బాబు అయిదేళ్ళ కాలంలో చేసిన అప్పు ఉంది. ఆ తరువాత వచ్చిన వైసీపీ కూడా అప్పులు చేసింది. ఇక 2024లో బాబు గద్దెనెక్కేనాటికి ఏపీకి అప్పులు కాక సౌభాగ్యం ఎలా ఉంటుందని ఊహించారు అన్నదే చర్చగా ఉంది.

# జగన్ దూకుడుకు షర్మిల బ్రేకులు ?

మొదటి పేజి తరువాయి

జరుగుతున్న పరిణామాలు షర్మిల జగన్ మీద కక్ష కట్టినట్లుగా చేస్తున్న విమర్శలు చూస్తే అదే అర్థం అవుతోంది. ఆమె ఏపీ రాజకీయాల్లో రాణించాలని చూస్తున్నారు. అందుకే తెలంగాణాలో పార్టీ పెట్టినా ఆమె ఏపీకి ఎన్నికల వేళ షిఫ్ట్ అయ్యారు. ఆమె రాకతో కాంగ్రెస్ కి ఈ ఎన్నికల్లో పెద్దగా ఒనగూడింది ఏమీ లేకపోయినా వైసీపీని దెబ్బతీసి భవిష్యత్తుకు ఆశను కల్పించారు. షర్మిలను లైట్ తీసుకున్న పాపానికి వైసీపీ భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. ముఖ్యంగా వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్ గా ఉన్న రాయలసీమలో షర్మిల ఫ్యాక్టర్ బాగా పనిచేసింది. అందుకే ఘోరాతి ఘోరమైన పరాజయం వైసీపీని వరించింది. కనీసం అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానానికి సరిపడ సీట్లు కూడా దక్కలేదు అంటే ఆ పుణ్యం కాంగ్రెస్ కి ఎన్నికల వేళ నాయకత్వం వహించిన షర్మిల వల్లనే అని అంటున్నారు. ఇక ఎన్నికల తరువాత కూడా ఆమెకు భారీ టార్గెట్ ఉంది. వైసీపీని ఎంత మేరకు వీలైతే అంత దెబ్బ తీస్తేనే కాంగ్రెస్ బలోపేతం అవుతుంది. అలా షర్మిలకి కూడా రాజకీయ భవిష్యత్తు ఉంటుంది. దాంతోనే ఆమె అధికార కూటమి కంటే కూడా ఎక్కువగా వైసీపీని టార్గెట్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే జాతీయ స్థాయిలో మారిన రాజకీయ పరిస్థితుల్లో బీజేపీతో చెలిమికి తెర వెనక కూడా అవకాశం లేదని భావించిన వైసీపీ అధినాయకత్వం ఇండియా కూటమి వైపు మొగ్గింది. ఢిల్లీలో ధర్నా వెనక వ్యూహాలు అవేనని కూడా అంటున్నారు. అయితే కాంగ్రెస్ ఈ ధర్నాకు తన ఎంపీలను పంపి ఉంటే వైసీపీ వ్యూహం సక్సెస్ అయ్యేది. కానీ అలా జరగలేదు. మిత్రులు వచ్చారు, కానీ ఇండియా కూటమికి పెద్దన్న లాంటి కాంగ్రెస్ మాత్రం రాలేదు. దాని వెనక శక్తులు చాలానే ఉన్నాయని జగన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ చేసిన ఆరోపణల వల్ల అర్థం చేసుకోవాలి. ఇదిలా ఉంటే జగన్ ఇండియా కూటమిలో చేరితే డైరెక్ట్ గా చంద్రబాబుకు ఇండైరెక్ట్ గా షర్మిలకు ఇబ్బంది అవుతుంది అని అంటున్నారు. చంద్రబాబుకు ఈ రోజున ఎన్డీయేలో ముఖ్య స్థానం ఉన్నా రాజకీయాలు ఎపుడు ఎలా ఉంటాయో తెలియదు అని అంటున్నారు. ఇండియా కూటమి పొలిటికల్ గ్రాఫ్ బాగా పెరిగిన క్రమంలో 2029 నాటికి టీడీపీ పొలిటికల్ స్టాండ్ కూడా మారవచ్చు అని అంటున్నారు. మరి అప్పటికి ఇండియా కూటమిలో ఏపీకి సంబంధించి పొలిటికల్ స్లాట్ అలా ఖాళీగా ఉండాలంటే జగన్ అందులోకి చేరకూడదు అన్న ఎత్తుగడలు ఉంటాయని అంటున్నారు. అందుకే జగన్ కూడా చంద్రబాబు రేవంత్ రెడ్డి ద్వారా కాంగ్రెస్ పెద్దలతో రిలేషన్స్ కొనసాగిస్తున్నారు అని ఆరోపణలు చేశారు. ఇక కాంగ్రెస్ ఉన్న ఇండియా కూటమిలో చేరితే ఏపీలో వైసీపీ బలోపేతం అవుతుంది. 2029 నాటికి పొత్తులు పెట్టుకుంటే జగన్ కే అది అడ్వాంటేజ్. దాంతో పాటు పీసీసీ చీఫ్ గా షర్మిల ప్రాధాన్యత తగ్గిపోతుంది అని అంటున్నారు. అంతే కాదు వైసీపీ ఇండియా కూటమిలో చేరితే మిత్రపక్షం అవుతుంది కాబట్టి వైసీపీని టార్గెట్ చేయాల్సిన అవసరం కూడా ఉండదు, అపుడు షర్మిలతో కూడా పని ఉండదు, అలా ఆమె రాజకీయం కూడా కొంత ఇబ్బందులో పడుతుంది. దాంతో ఆమె ఎట్టి పరిస్థితుల్లో వైసీపీ ఇండియా కూటమి వైపు వెళ్ళకుండా తన వంతుగా ప్రయత్నాలు చేస్తున్నారు అని అంటున్నారు. తాజాగా ఆమె చేసిన ట్వీట్ లో కూడా బీజేపీతో వైసీపీ అక్రమ పొత్తులు అని వ్యాఖ్యానించడం ద్వారా కాంగ్రెస్ కి గతాన్ని గుర్తు చేశారు అని అంటున్నారు. అలాగే మణిపూర్ అల్లర్ల మీద వైసీపీ రియాక్ట్ కాలేదని ఆమె ఎత్తి చూపారు.ఏపీలో జగన్ రాజకీయ అవసరాల కోసమే ధర్నాను చేశారని ఆమె ఘాటు విమర్శలు చేశారు. ఈ విధంగా ఆమె చెప్పడం ద్వారా కాంగ్రెస్ ని అలెర్ట్ చేశారు అని అంటున్నారు. భవిష్యత్తులో జగన్ కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమి వైపు రాకుండా షర్మిల బ్రేకులు వేస్తున్నారు అని అంటున్నారు. ఈ విషయంలో వైసీపీ వద్ద ఉన్న తరుణోపాయం ఏమిటో చూడాల్సిందే. ఇండియా కూటమిలో ఏ పార్టీ చేరాలన్నా కాంగ్రెస్ అనుమతి అవసరం. ఆ పార్టీ దయతలిస్తేనే చోటు దక్కుతుంది. సో వైసీపీ ఇపుడు ఏమి చేస్తుంది అన్నది చూడాల్సి ఉంది అని అంటున్నారు.

# అప్పుల లెక్కలు చెప్పి... అమ్మకాల లెక్కలు చెప్పడం లేదు

మొదటి పేజి తరువాయి

అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌పై చర్చ సాగింది. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ నేతలు పదేపదే కేసీఆర్ హయాంలో రూ.7 లక్షల కోట్ల అప్పులు అయ్యాయని అవాస్తవాలు చెబుతున్నారని మండిపడ్డారు. 2014లో తమ ప్రభుత్వం ఏర్పడేనాటికి వారసత్వంగా రూ.72 వేల కోట్ల అప్పులు వచ్చాయని తెలిపారు. ఈ రూ.7 లక్షల కోట్ల అప్పులలో కొన్ని చెల్లించినవి... కొన్ని చెల్లించనివి ఉన్నాయన్నారు. ఇలా మొత్తంగా చూసుకుంటే తాము చేసిన అప్పు రూ.4 లక్షల కోట్లకు పైగా మాత్రమే ఉంటుందన్నారు. అయినా, తాము చేసిన అప్పుల గురించి చెబుతున్న కాంగ్రెస్ నేతలు తాము కూడబెట్టిన ఆస్తుల గురించి కూడా మాట్లాడాలని సూచించారు. సీతారామ ప్రాజెక్టు, దేవాదుల, సమ్మక్క బ్యారేజీ, కాళేశ్వరం ప్రాజెక్టు, పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్, సుందిళ్ల భక్తరామదాసు ప్రాజెక్టు... ఇలా ఎన్నో ప్రాజెక్టులు కట్టి లక్షలాది ఎకరాలకు నీరు ఇచ్చామన్నారు. ఇదంతా తాము తయారు చేసిన ఆస్తులు కాదా? అని ప్రశ్నించారు. రైతు వేదికలు, కమాండ్ కంట్రోల్ రూమ్ ఇలా ఎన్నో నిర్మించామన్నారు.రైతుబంధుపై రూ.72 వేల కోట్లు, రైతు రుణమాఫీకి రూ.28 వేల కోట్లు, ఆసరా పెన్షన్‌కు... ఇలా ఎన్నింటినో ఇచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రూ. 31 వేల కోట్ల రైతు రుణ మాఫీ చేస్తామని చెప్పిందని, కానీ దానిని రూ.25 వేలకు తగ్గించిందని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం సంతోషమేనని... కానీ వైద్య శాఖకు నిధుల కేటాయింపు తగ్గిస్తే ఇది ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు. అలాగే కేసీఆర్ పేరు నచ్చకుంటే పేరు మార్చి కిట్లు ఇవ్వాలని సూచించారు. కానీ రాజకీయాల కోసం పేదల కడుపు కొట్టవద్దని సూచించారు. ఆరు గ్యారెంటీలపై బాండ్ పేపర్ ఇచ్చి మరీ మోసం చేశారని మండిపడ్డారు. బాండ్ పేపర్ వ్యాల్యూ తీసేశారన్నారు.

అప్పుల లెక్కలు చెప్పి... అమ్మకాల లెక్కలు చెప్పడం లేదు

హరీశ్ రావు అప్పుల లెక్క చెప్పే సమయంలో అమ్ముకున్న లెక్కలు ఎందుకు చెప్పడం లేదని సీఎం రేవంత్ నిలదీశారు. ప్రాజెక్టులు కట్టినందుకు అప్పులు అయ్యాయని చెబుతున్న మాజీ మంత్రి... భూములు అమ్మిన విషయం ఎందుకు చెప్పలేదన్నారు. లక్షల కోట్ల విలువైన ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మారని ఆరోపించారు. రూ.700 కోట్ల గొర్రెల పంపిణీలో భారీ అక్రమాలు జరిగాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ఇటీవల రూ.80 వేల కోట్లు ఖర్చు చేశామన్న బీఆర్ఎస్, ఇప్పుడు రూ.94 వేల కోట్లు అంటోందని విమర్శించారు. అయితే తాము ఓఆర్ఆర్‌ను విక్రయించలేదని, అది తిరిగి ప్రభుత్వానికే వస్తుందని హరీశ్ రావు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.94 వేల కోట్లు ఖర్చయ్యాయని తాము మొదటి నుంచీ చెబుతున్నామన్నారు. బతుకమ్మ చీరలపై అసత్యాలు చెప్పి మహిళలను అవమానించారని, ఇందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదా రికార్డ్స్ నుంచి తొలగించాలని కోరారు.

వాటిపై విచారణకు సిద్ధమా?

2006లో కేసీఆర్ వస్తే పాలమూరు ప్రజలు ఆదరించి గెలిపించారని ముఖ్యమంత్రి అన్నారు. మరి పదేళ్లలో పాలమూరు ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లాలోని భూములు.. ఆస్తులు అమ్ముకున్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అబద్ధాలు చెబితేనే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని, లోక్ సభ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిజాయతీగా పాలన చేసి ఉంటే... బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్లు, గొర్రెల పంపిణీ మీద విచారణకు సిద్ధమా? అని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు.

## కాళ్లు, చేతులు విరిచినా బుద్ధిమారదా?..

# అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ పాలన నిజాయితీగా సాగి ఉంటే మీరు గొప్ప పథకాలు అని చెబుతున్న బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్లు, గొర్రెల పంపకాలు పథకాలపై విచారణకు సిద్ధమా..? అని సవాల్ విసిరారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఇవాళ ఆయన సభలో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో అనేక పథకాల్లో భారీ ఎత్తున అవినీతి జరిగిందని ఆరో పించారు. తెలంగాణ సమాజం అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కాళ్లు, చేతులు విరిచేసినా.. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో ఉరితీసినా ఆ పార్టీ నేతలకు ఇంకా బుద్ధి మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

'సూరత్' చీరలతో మభ్యపెట్టారు : సెంటిమెంట్‌తో కూడుకున్న బతుకమ్మ చీరల విష యంలో అవినీతికి పాల్పడ్డారని, చేనేతకు ఉపాధి కల్పిస్తున్నామని చెప్పి సూరత్ వెళ్లి కిలోల లెక్కన చీరలు తీసుకువచ్చి ఆడబిడ్డలను మభ్యపెట్టారని గత బీఆర్ఎస్ సర్కార్‌పై ముఖ్యమంత్రి మండిపడ్డారు. లక్షల కోట్ల విలువైన అద్భుతమైన ఔటర్ రింగ్ రోడ్డును కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తే దానిని పల్లీబఠాణి మాదిరిగా రూ.7 వేల కోట్లకు తెగనమ్మారని ఆరోపించారు. గొర్రెల పథకంలో భారీ స్కామ్ చేశారు.. ఈ స్కీమ్‌పై ఏసీబీ చేసిన దర్యాప్తులోనే రూ.700 కోట్లు స్వాహా చేసినట్లు రిపోర్టులు వచ్చాయి.. అని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పెట్టిందే రూ.80 వేల కోట్లు అయితే రూ.లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని నిన్నా మొన్నటి వరకు సవాల్ చేశారని, ఇప్పుడేమో రూ. 94 వేల కోట్లే ఖర్చు చేశామని చెప్పడం హాస్యాస్పదమన్నారు.

ఇంకా మిగిలే ఉందా అని మేడిగడ్డకు బీఆర్ఎస్ : - మేడిగడ్డ ఎలా కూలింది? ఇంకేమైనా మిగిలిందా? అని చూసేందుకు బీఆర్ఎస్ నేతలు నిన్న మేడిగడ్డకు వెళ్లారని సీఎం సెటైర్ వేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరుకు గడిచిన పదేళ్లలో ఎక్కువ అన్యాయం జరిగిందని, కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, పాలమూరు రంగారెడ్డి, సంగంబండ, రాజోలి బండ, జూరాల ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి బీఆర్ఎస్ నేతల దుర్మార్గం కాదా..? అని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లాలో వేలకోట్ల రూపాయల భూములు అమ్మేశారని, ఆ జిల్లాకు కనీసం మౌలిక వసతులు కల్పించలేకపోయారని మండిపడ్డారు.

హరీశ్.. ఇదిగో సాక్ష్యం : హరీశ్‌రావు అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫైర్ అయ్యారు. విద్యుత్ మీటర్ల విషయంలో తాము కేంద్రంతో పోరాటం చేశామని, రూ.30 వేల కోట్ల రుణాలు తీసుకునే అవకాశం ఉన్నా తాము తిరస్కరించామని హరీశ్‌రావు చెప్పిన మాటలన్నీ అబద్ధాలేనని తిప్పికొట్టారు. హరీశ్‌రావు చెప్పిన అబద్ధాలను రికార్డుల నుంచి తొలగించి సవరించాలని స్పీకర్‌ను కోరారు. గతంలో చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు బయట ఏదైనా మాట్లాడితే పర్వాలేదు.. కానీ సభలో కూడా అబద్ధాలతో ఇంకా బుకాయించాలనే చూడటం సబబు కాదన్నారు. 4 జనవరి 2017 ఆనాటి సీఎం కేసీఆర్ మీటర్లు బిగిస్తామని మోడీతో ఒప్పందం చేసుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

# మీడియా.. నోట్ దిస్ పాయింట్.. కేసీఆర్ ఎట్

మొదటి పేజి తరువాయి



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత.. బీఆర్ఎస్ కు ఆ పార్టీ అధినేత కేసీఆర్ కు తెలుగు మీడియాతో అనేక విధాలుగా సంబంధం ఉంది. ఉమ్మడి ఏపీ ఉండగా.. కొన్ని గుల పత్రికలు, కొన్ని కుల పత్రికలు అని విమర్శించినా, ఉద్యమానికి మద్దతు ఇవ్వడం లేదని నిందించినా.. తెలంగాణకు సీఎం అయ్యాక తమపై దుష్ప్రచారం చేసే మీడియాను పాతాళంలోకి తొక్కుతామని హెచ్చరించినా.. నచ్చని పత్రికలను, చానెళ్లను నిషేధించినా, సొంతంగా మీడియాను ఏర్పాటు చేసుకున్నా.. వెయ్యి నాగళ్లతో దున్నుతామన్న రామోజీ ఫిలిం సిటీకే సీఎం హెూదాలో వెళ్లి ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుతో సుదీర్ఘంగా భేటీ అయినా.. మొన్నటి ఎన్నికలకు ముందు కూడా ఓ సెక్షన్ మీడియా అంటూ విమర్శించినా.. ఇంకా ఎన్నో రకాలుగా కేసీఆర్ తెలుగు మీడియాతో పెనవేసుకున్నారు. అంతేకాదు.. కేసీఆర్ మీడియాతో మాట్లాడడం అంటే కొవిడ్ లాక్ డౌన్ సమయంలో టీఆర్పీలు పెంచే సాధనమయ్యేది. మంచి వక్త కావడంతో సభలు, సమావేశాలే కాక మరేదైనా ప్రత్యేక సందర్భాల్లో కేసీఆర్ ప్రసంగం ప్రత్యర్థులనూ ఆకట్టుకుంటుంది. సీఎం అయ్యాక సమావేశాలు తగ్గాయ్.. కేసీఆర్ తెలంగాణ సాధించి సీఎం అయ్యాక మీడియాను దూరం పెట్టారు. మరీ రెండోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టాక ఆయన మీడియా ముందుకు రావడమే గగనమైంది. 2018 ముందస్తు ఎన్నికల్లో విజయం తర్వాత, కొవిడ్ సమయంలో తప్ప నేరుగా మీడియా సమావేశాలు నిర్వహించింది చాలా తక్కువ. మొత్తమ్మీద పదేళ్లలో సీఎం హెూదాలో మీడియా ముందుకు వచ్చింది స్వల్పమేనని చెప్పాలి. మీడియా పాయింట్ కొచ్చారోచ్.. తెలంగాణ ఏర్పడ్డాక సీఎంగా పదేళ్లు ఉన్న కేసీఆర్ అసెంబ్లీలో మీడియా పాయింట్ కు రావాల్సిన అవసరం పడలేదు. ఏదైనా ఉంటే మంత్రులే చెప్పేసేవారు. అంతకుముందు ఎంపీగా ఉండడం 2004 నుంచి 2014 వరకు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్దకు రావాల్సిన అవసరం కలగలేదు. కాగా, గత ఏడాది ఎన్నికలలో బీఆర్ఎస్ పరాజయం పాలవడంతో కేసీఆర్ ఇప్పుడు ప్రతిపక్ష నేత అయ్యారు. డిసెంబరులో ప్రమాణ స్వీకారానికి కానీ.. ఆ తర్వాత ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలకు గానీ కేసీఆర్ అసెంబ్లీకి రాలేదు. అసలు ఆయన ఈ విడతలో అసెంబ్లీకి వస్తారా? అనే అనుమనాలూ కలిగాయి. వాటిని పటాపంచలు చేస్తూ గురువారం తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తొలి రోజే హాజరయ్యారు. బడ్జెట్ రైతు వ్యతిరేకంగా ఉందని.. ప్రభుత్వాన్ని చీల్చిచెండాడుతామని ప్రకటించారు. అయితే, బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేసిన ప్రదేశమే కీలకం. సమావేశాల మధ్యలోనే అసెంబ్లీ నుంచి బయటకు వచ్చిన కేసీఆర్ అక్కడి 'మీడియా పాయింట్' వద్ద ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు. దీంతో ఇది ప్రత్యేక సన్నివేశంగా మిగిలింది.

# అది శ్వేతపత్రం కాదు.. సాకుల పత్రం...

మొదటి పేజి తరువాయి

ఇది శ్వేతపత్రమా లేక సాకు పత్రమా అని ప్రశ్నించారు. చంద్రబాబు విడుదల చేసిన శ్వేతపత్రం 30 పేజీలకు పైన ఉందని అన్నారు. వైట్‌పేపర్‌లో సమస్యలు చెప్పి, వాటిని తాము ఎలా పరిష్కరిస్తామో చెబుతారని, కానీ ఇది మాత్రం సమస్యలు చెప్పి చేతులెత్తేసి వెళ్లిపోయినట్లు ఉందని ఎద్దేవా చేశారు. మిమ్మల్ని ఎన్నుకున్న ప్రజల ఆశలు నీరుగార్చి చేతులెత్తేసినట్లు ఉందని విమర్శించారు. కాబట్టి ఇది శ్వేత పత్రంకాదని.. సాకు పత్రం మాత్రమేనని స్పష్టం చేశారు. శ్వేతపత్రంలో అన్నీ సాకులే కనిపిస్తున్నాయని.. మొదటి ఓవర్‌లోనే సూపర్ సిక్స్ డకౌట్ అయ్యిందని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎద్దేవా చేశారు. టీడీపీ ఇచ్చి హామీలకు రూ.2.50 లక్షల కోట్లు కావాలని చంద్రబాబు చెబుతున్నారని గుర్తుచేశారు. డేటా లేకుండానే శ్వేతపత్రం విడుదల చేశారా అని ప్రశ్నించారు. మీకు అపారమైన అనుభవం ఉందని కదా ప్రజలు ఎన్నుకున్నది.. మీరే చేతులెత్తేస్తే ఎలా అని ప్రశ్నించారు. ఇందులో ప్రజా భాగస్వామ్యం కావాలని అడగడం ఏంటని నిలదీశారు. గతంలో వైసీపీ ప్రభుత్వం అప్పులు చేస్తే రాష్ట్రం అప్పులపాలైందని టీడీపీ నేతలు, ఎల్లో మీడియా పదే పదే మాట్లాడారని.. ఇప్పుడు ప్రభుత్వం అప్పులు చేస్తే ఎందుకు మాట్లాడటం లేదని బుగ్గన ప్రశ్నించారు. వైసీపీ చేస్తే తప్పు, తాము చేస్తే నెప్పా అని నిలదీశారు. గతంలో కాగ్, ఇతర సంస్థల నివేదికలు అడ్డుపెట్టి అప్పుల గురించి ప్రశ్నించారని, ఇప్పుడు అవే విషయాలు ఎందుకు మాట్లాడటం లేదన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఏడాదికి 21.63 శాతం చొప్పున అప్పులు పెరిగాయని, వైసీపీ పాలనలో 12.9 శాతం మాత్రమే పెరిగాయని గుర్తుచేశారు. ఏపీ అప్పులపై కేంద్రం ఎప్పుడో క్లారిటీ ఇచ్చిందని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గుర్తుచేశారు. అయినా టీడీపీ నేతలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. వైసీపీ పాలనలోనే రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగిందని అన్నారు. చంద్రబాబు పాలనలో దేశ స్థూల ఉత్పత్తిలో ఏపీ వాటా 4.47 శాతం, వైసీపీ ఐదేళ్ల పాలనలో 4.82 అంటే మీ కంటే ఎక్కువేగా అని ప్రశ్నించారు.

# సంకిరెడ్డి పల్లెలో పురాతనమైన బస్సు షెల్టర్!!

## చెక్కుచెదరని నాటి బస్సు షెల్టర్లు!!

## కుప్ప కూలుతున్న నేటి బస్సు షెల్టర్లు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): మారుతున్న సమాజంలో మానవుని మనుగడకు భద్రత లేదు ఏ క్షణంలో మానవుని జీవితం అర్ధాంతరంగా అంతా లోకాలకు పోతుందో తెలియని పరిస్థితుల్లో ఈ మధ్యకాలంలో దేశంలో రాష్ట్రంలో అనేక భారీ నీటి పారుదల ప్రాజెక్టులు భవంతులు, ప్రాజెక్టులు నిర్మిస్తున్నప్పటికీ ఏ సమయంలో కుప్ప కూలిపోతున్నాయో తెలియని పరిస్థితులు ఉన్నాయి, కానీ భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలైనా కూడా ఇప్పటికి కూడా చెక్కుచెదరకుండా ప్రయాణికుల సౌకర్యం కోసం నిర్మించిన ఆనాటి బస్సు షెల్టర్ ఎక్కడో కాదు వనపర్తి జిల్లా కొత్తకోట మండల పరిధిలోని సంకిరెడ్డిపల్లి గ్రామ బస్సు షెల్టర్ ఇప్పటికీ చెక్కుచెదరకుండా దర్శనమిస్తూ ఈ ప్రాంత ప్రయాణికులకు ప్రజలకు చిరకాలం గుర్తుండే విధంగా కనిపిస్తుంది, ఈ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కూడా ఏ గ్రామంలో కూడా గత దశాబ్దాల కాలం క్రితం నిర్మించిన బస్సు షెల్టర్లు కనుమరుగై పోయినప్పటికీ సంకిరెడ్డి పల్లె గ్రామంలో మాత్రం ఇప్పటికి కనిపిస్తుంది, పురాతనమైనటువంటి భవనాలు రాజులు, నవాబులు, పాలించిన కోటలు బీటలు మారిపోయాయి, ఇలాంటి అనేక విషయాల పైన గౌతమ్ న్యూస్ దినపత్రిక జర్నలిస్ట్ రవిశంకర్ గౌడ్ ప్రజలకు కనువిప్పు కలిగే విధంగా వార్తా రూపంలో ప్రచురించడం జరుగుతుందని ఈ విషయాన్ని పాఠకులు నిరంతరం గౌతమ్ న్యూస్ దినపత్రికతో పాటు టీవీ ఛానల్ ను వీక్షించాలని ఆయన కోరారు,

# ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త,మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందారు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం

## శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య

నందిగామ (గౌతమ్ న్యూస్): నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయంలో శనివారం నాడు ఉదయం భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా స్థానిక ఎన్డీఏ నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ భారత మాజీ రాష్ట్రపతి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో మన దేశాన్ని ఎంతో ముందుకు నడిపించారు సంకల్పం ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా చేరగలమన్న సందేశాన్ని యువతరానికి అందించారు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం దేశ అణు, శాస్త్రీయ రంగాలకు సరికొత్త మార్గనిర్దేశనం చేసిన దార్శనికులు కలాం వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఇదే మా ఘన నివాళులు

# భారత మాజీ రాష్ట్రపతి కీర్తిశేషులు డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి న్యాయవాది ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది





నందిగామ (గౌతమ్ న్యూస్): నందిగామ బార్ అసోసియేషన్ మరియు సీనియర్ న్యాయవాది శ్రీ షేక్ ఆజాద్ ఆధ్వర్యంలో కలాం వర్ధంతి వేడుకలు బార్ అసోసియేషన్ హాలులో నిర్వహించడం జరిగినది. ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ షేక్ రియాజ్ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ శ్రీ ఎక్కిరాల హనుమంతరావు శ్రీ దాదా హుస్సేన్ శ్రీ కొమ్మినేని మౌళేశ్వరావు తదితరులు పాల్గొని వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది

# ఎన్టీఆర్ జిల్లా నందిగామ టౌన్ పోలీస్ సైబర్ అవేర్నెస్ మెసేజ్ ఎస్ ఐ పండు దొర ఆధ్వర్యంలో



నందిగామ (గౌతమ్ న్యూస్): ఎన్టీఆర్ జిల్లా సి.పి. శ్రీ ఎస్.వి రాజశేఖర్ బాబు ఐ.పి.ఎస్ ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ అవగాహనా సదస్సులో ఏసిపి రవికిరణ్ గారు, సీఐ హనీష్ ఆధ్వర్యంలో ఎస్ ఐ పండు దొర మాట్లాడుతూ ఆన్ లైన్ వస్తున్న లోన్ యాప్ లను డౌన్ లోడ్ చేసుకొని అనేక మంది అవసరాల కోసం డబ్బు తీసుకుని మోసపోతున్నారని ముఖ్యంగా యువత ఈజీ మనీకి అలవాటుపడి ఈ ఉచ్చులో పడి లోన్ యాప్‌లను డౌన్ లోడ్ చేసుకోవడం మన ఫోన్ పర్మిషన్లను అల్లౌ చేసి, లోన్ మొత్తం చెల్లించినా ఇంకా చెల్లించాలని లేకపోతే మార్ఫింగ్ (నగ్న) ఫొటోస్ నీ ఫోన్లో ఉన్న కాంటాక్ట్స్ కి పంపుతాం అని బెదిరించి సంఘంలో తలెత్తుకోనీయకుండా చేయటంతో వారు అవమానంతో ప్రాణాలు తీసుకొన్న సంఘటనలు మనం చూస్తున్నాం. కాబట్టి యువత ఇటువంటి అప్స్ బారిన పడకుండా ఉండాలి మరియు భయపడకుండా తాము మోసపోతున్నట్లు గ్రహించిన వెంటనే 1930 కు కాల్ చేసినట్లయితే ఆ ఎకౌంటును సీజ్ చెయటం జరుగుతుంది, ఎమౌంటును కూడా వెనక్కి తెచ్చే వీలుంటుంది అని కోరారు

# మొక్కలు నాటిన ఎఐఎంఐఎం పార్టీ నాయకులు



కోరుట్ల (గౌతమ్ న్యూస్): శనివారం రోజున మోమిన్ పుర లో మున్సిపల్ ఇంచార్జ్ తో మాట్లాడి ఎఐఎంఐఎం పార్టీ అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో ముస్లిం స్మశాన వాటిక లో మరియు మస్జీద్ ఈ ఒమేర్ మోమిన్ పుర కాలనిలో మొక్కలు నాటడం జరిగింది.. మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని నాటిన మొక్కలు ఒక తీపి గుర్తుగా ఉండడమే మొక్కలు తిరిగి మనకు మంచి గాలిని పల్లను పరిసరాలను అందాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐఎంఐఎం పార్టీ నాయకులు అబ్దుల్ రహీమ్.. సోహైల్ అహ్మద్ మాజ్.. మాజహర్. ఇషాక్.. సాజిద్.. తదితరులు పాల్గొన్నారు..



# కొత్త పిసిసి రథసారథి మహేష్ గౌడ్

## స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ కమిటీలు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రమేష్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక కోసం కాంగ్రెస్




పార్టీ అధిష్టానం పూర్తి చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది, గత అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి నేటి వరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిసిసి అధ్యక్ష పదవి ఖాళీగా ఏర్పడిన నేపథ్యంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టెక్కాలంటే ముందుగా పిసిసి అధ్యక్షునితో పాటు రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ



కమిటీ జిల్లా స్థాయి కమిటీ, నియోజకవర్గం, మండల స్థాయి, గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ కమిటీలను పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో కుంటుబడిన గ్రామాభివృద్ధి పట్టణాభివృద్ధి వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఎందుకోసం గతంలో ఉన్న రిజర్వేషన్లను తిరిగి కొనసాగిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు, బీసీ జనగణమన ఇప్పట్లో లేకపోయినప్పటికీ గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు దారిమల్లె అవకాశాలు ఉన్నాయని అందుకే సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికలను సాధ్యమైనంత త్వరగా సెప్టెంబర్ లేదా అక్టోబర్ మాసంలో ఎన్నికలు నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది, ఈ ఎన్నికల నిర్వహణ కంటే ముందే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి కమిటీలను



నియమించేందుకు సిద్ధమైంది,ఇప్పటివరకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా 2014 సంవత్సరం నుంచి 2015 మార్చి వరకు పొన్నాల లక్ష్మయ్య పిసిసి అధ్యక్షులుగా కొనసాగారు, ఆ తర్వాత 2015 నుంచి 2021 జూన్ వరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉత్తంకుమార్ రెడ్డి పిసిసి అధ్యక్షులుగా పనిచేశారు, ఆ తర్వాత 2021 నుంచి ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులుగా కొనసాగితూ 2023 డిసెంబర్లో జరిగిన ఎన్నికలలో ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నియామకమయ్యారు, అప్పటినుంచి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఖాళీగా ఏర్పడింది, పిసిసి తెలంగాణ నూతన అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు పిసిసి కార్యనిర్వాన అధ్యక్షులు, ఎమ్మెల్సీ, మహేష్ గౌడు ను నియమిస్తున్నట్లు ఇప్పటికే అధిష్టానం గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చినట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది, పిసిసి అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మాజీ అల్లంపూర్ శాసనసభ్యులు సంపత్ కుమార్, మాజీ ఎంపీ మధుయాస్కిగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగ్గారెడ్డి ఆశిస్తున్నప్పటికీ అధిష్టానం మహేష్ గౌడ్ వైపు మొగ్గు చూపినట్టు తెలిసింది, ఏ అక్షరంలో అయినా కూడా తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ గౌడు బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి, ముఖ్యంగా ఈ ఎన్నికల నిర్వహించాలంటే ప్రధానంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కమిటీలు పార్టీ కోసం పనిచేసిన నాయకులు కార్యకర్తలను గుర్తించి సముచిత స్థానం కల్పించడానికి ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం ప్రతి ఒక్క కష్టపడ్డ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని చెప్పిన ముఖ్యమంత్రి వచ్చే



స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను సర్పంచులుగా ఎంపిటిసిలుగా జడ్పిటిసిలుగా మండల పరిషత్ అధ్యక్షులుగా చేయడమే కాక కార్పొరేషన్ పదవులు నామినేటెడ్ పదవులను వెంటనే పార్టీ శ్రేణులకు నాయకులకు ఇవ్వాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు చూపుతో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే ప్రధానంగా రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ రైతు భరోసా కింద ఎకరాకు 7500 రూపాయలతో పాటు ఆరు గ్యారెంటీ పథకాలను అంతలోపు అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం సిద్ధమైనట్లు తెలుస్తుంది, అందుకే ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీని చేయడంలో కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది వచ్చే ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా ప్రణాళికలు రచించినట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు, ఈ రాష్ట్రంలో బిజెపి ,టీఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీలో ఉన్నప్పటికీ అధికార కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో ఓడించడం సాధ్యం కాదని ఇటీవల కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు తెలంగాణ రాష్ట్రానికి చేసిన మోసం అన్యాయం ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లింది, వచ్చే ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో బిజెపి పార్టీకి గట్టు కాలమే అని చెప్పవచ్చు, రాష్ట్రాల పట్ల కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న సవతి తల్లి ప్రేమ ప్రజలకు అర్థమైందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో కేటాయింపుల్లో స్పష్టంగా బయటపడింది, ఏమి జరుగుతుందో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల వరకు వేచి చూడాలి,

# చింతలమోరి గుడిసెల్లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన డిప్యూటీ డిఎం,హెచ్ఓ క్రాంతి కుమార్

## పూర్తి స్థాయి పర్యవేక్షణలో గొత్తి కోయలకు వైద్యం.

ఏటూరునాగారం(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: కన్నాయిగూడెం పీహెచ్సీ పరిధిలోని చిన్నబోయినపల్లి సబ్ సెంటర్ పరిధిలో ఉన్న చింతలమోరి గోత్తికోయ హ్యాబిటేషన్ లో ఐటిడిఏ





డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ క్రాంతికుమార్పర్యవేక్షణలో ,డాక్టర్ అభినవ్,అమినిషా, నరసింగరావు హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఓం ప్రకాష్ఆధ్వర్యంలో ఇంటింటా జ్వర సర్వే నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించి జ్వరంతో బాధపడుతున్న వారి రక్త పూతలను సేకరించి ల్యాబ్ కేంద్రానికి పంపించి పరీక్షలు చేపించారు. అనంతరం జ్వరాల భారిన పడిన వారిని గుర్తించి అవసరమున్న మందులు అందజేశారు. ప్రజలను సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగినది. ఎల్లప్పుడూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమేస్వీకరించాలని, వానాకాలం కనుక ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలు పరి శుభ్రంగా ఉంచుకోవాలని, దోమల వలన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వస్తాయని నీళ్ళని కాళీ పాత్రల్లో నిలవ ఉంచడం వలన దోమల పెరుగుదల పెరుగుతుందని నిలువ ఉంచకుండా ఉండాలని సూచించారు. ఆ ప్రాంతంలో డ్రై డే ను నిర్వహించి ఆంటీ లార్వా మెజర్స్ ను డాక్టర్ క్రాంతి కుమార్ పర్యవేక్షించాడు. మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వెంటనే ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేపించుకోవాలని అర్థం అయ్యేలా చెప్పారు. మొత్తం 55 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా10 మందికి జ్వరం,మరో పది మందికి ఆర్థి వాళ్లకు మిగితా జలుబు, దగ్గు, బలహీనంగా ఉన్న భాదితులు ఉండగా మెరుగైన వైద్యం కోసం డిప్యూటీ సిఎం హెచ్ఓ అదేశాలమేరకు డాక్టర్ అభినవ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అభినవ్,పల్లె దవాఖాన వైద్యురాలు అనిమిషా,సబ్ యూనిట్ వైద్యులు నరసింగరావు , ఆధ్వర్యంలో తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ హెల్త్ కాంప్ లో హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఓం ప్రకాష్, ఏ ఎన్



ఎమ్ పుణ్యవతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. ఇలా మెడికల్ క్యాంప్ పెట్టించి మందులు, సూదులు వేసి గోలీలు ఇప్పించిన ఐటిడిఎ డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ క్రాంతి కుమార్ గొత్తి కోయ గుంపు ప్రజలు కృతజ్ఞతలు తెలిపి ఆందనం వ్యక్తం చేశారు.

# రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద డేంజర్

## రెండో ప్రమాద హెచ్చరిక జారీ.

## గోదారి వరద ఉధృతిని పరిశీలించిన జిల్లా ఎస్పీ శబరిష్ .

ఏటూరు నాగారం (రామన్నగూడెం)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు ఏటూరు నాగారం రామన్నగూడెం వద్ద గోదావరి ఉధృతిని జిల్లా ఎస్పీ డా. శబరిష్ పరిశీలించారు. పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వరద ముప్పు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ప్రాణనష్టం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు పోలీస్ శాఖ ఉన్నామని మనో ధైర్యాన్ని కల్పించాలన్నారు. ఇప్పటికే పొంగి పొర్లుతున్న వాగులు నిలిచిపోయిన రాకపోకలు మార్గంలో ముందస్తుగా భారీ కేడ్లు





ఏర్పాటు చేశారు. ఏటూరునాగారంమండలంలోని రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తూ పెరుగుతుండడంతో మరోసారి డేంజర్ బెల్స్ మోగుతున్నా యి. మొన్నటిదాకా రెండో ప్రమాద హెచ్చరిక కు చేరువలో చేరి ఆ తర్వాత మళ్లీ తగ్గి రెండో ప్రమాద హెచ్చరిక స్థాయి దాటి మూడో ప్రమాద హెచ్చరిక కు చేరువలో చేరిన నీటిమట్టం పెరుగుతూ,తగ్గుతూ వస్తోంది. 15.830 కి చేరగా అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. అయితే ఇవాళ ఉదయం గోదావరి నీటిమట్టం ఒక్కసారిగా 16.980.నుండి క్రమ,క్రమంగాపెరుగుతూ,తగ్గుతుంది. ఎగువ నుంచి వస్తున్న వరదతో పాటు రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల వల్ల రామన్న గూడెం పుష్కర ఘాట్ వద్ద నీటిమట్టం క్రమంగా పెరుగి ఎగువ నుంచి వస్తున్న వరద నీటి వల్ల రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద ఇంకా నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని కేంద్ర జల వనరుల శాఖ అధికారులు తెలుపుతున్నారు. నీటిమట్టం 17.360 కి చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. గత వారం రోజుల నుంచి ఏటూరు నాగారం. రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద వరద నీటి మట్టం మూడవ ప్రమాద హెచ్చరిక కు చేరువలో పెరిగి ఉండడంతో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజల్లో భయాందోళన నెలకొంది. వారం రోజుల నుంచి ములుగు జిల్లా దిగువ ఉన్న విలీన మండలాల్లోని అనేక గ్రామాలు వరద నీటిలో మునిగే. ప్రమాదం ఉంది. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ,సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై .ఎస్కే తాజుద్దీన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి






మెట్ పల్లి **(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మెట్పల్లిలోని ఆర్డీవో ఆఫీస్, ఎంఈఓ ఆఫీసులలో ఈనెల 31వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం ఉన్నందున ఆరోజు వంట చేయలేమని ఇతర సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం అధ్యక్షురాలు కూన సరస్వతి, సులోచన, ఏఐటీయూసీ నాయకుడు ఉస్మాన్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని పెడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్యను పెంచుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మంచి పేరు తీసుకురావటంలో ప్రధాన భూమిక పోషిస్తున్నారని అన్నారు. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ మధ్యాహ్న భోజనానికి బడ్జెట్లో కేటాయింపులు పెంచకుండా వారికి రావలసినటువంటి బకాయి బిల్లులు చెల్లించకుండా కార్మికులతో చెలగాటమాడుతున్నారని అన్నారు. గత నాలుగు నెలలుగా ఆందోళన చేస్తుంటే నేటికీ కోడిగుడ్లు, 8,9 తరగతుల బిల్లులు చెల్లించలేదని, ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా పదివేల రూపాయల వేతనంపై నేటికీ స్పష్టత ఇవ్వడం లేదని, కార్మికులు వంట చేసేటప్పుడు ప్రమాదం జరిగితే కనీస ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడానికి పూనుకోవట్లేదని, యూనిఫారం పి ఎఫ్ ,ఇఎస్ ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ. ఈనెల 31వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు ఉస్మాన్ తో పాటు ఉన్న సరస్వతి సులోచన భారత రాజగంగు సుజాత తదితర మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు

## ఆత్మకూర్ పెద్ద చెరువు మరమ్మత్తులకు కోసం 19.5లక్షలు మంజూరు చేయించిన

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వడి నర్సింగ రావు





మెట్ పల్లి **(గౌతమ్ న్యూస్):** వర్షాలతో కుంగిపోయిన ఆత్మకూర్ పెద్ద చెరువు మత్తడిని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వడి నర్సింగ రావు మత్తడి మరమ్మత్తులకు కోసం 19.5 లక్షలు మంజూరు చేయించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువాడి నర్సింగరావు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తక్షణమే మరమ్మత్తులు చేయాలని కోరారు జువ్వడి వెంట DE&AE అరుణ్ కుమార్ మరియు మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి బిసి సెల్ అధ్యక్షులు దిలీప్ గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి నాయకులు మగిడి భూమారెడ్డి గంగారెడ్డి తిప్పిరెడ్డి నర్సిరెడ్డి పసుల సుమన్ మాసం సర్పంచ్ నేరెళ్ల శ్రీనివాస్ అడ్వకేట్ పాల్గొన్నారు

## ఇటుక బట్టిలు,నిర్మాణ స్థలములో పనిచేస్తున్న కార్మికులకు మెరుగైన సౌకర్యాలకు చర్యలు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





ఏటూరునాగారం (ములుగు)**(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: ఇటుక బట్టిలు, నిర్మాణ స్థలములో పనిచేస్తున్న కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శనివారం ములుగు మండలం బండారుపల్లి గ్రామంలో గల ఎ.ఆర్ ఇటుక బట్టిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా సహాయ కార్మిక అధికారి వి.వినోద తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటుక బట్టిలో పనిచేస్తున్న ఒడిసా, చత్తీస్ ఘడ్ కు చెందిన 8 మంది కార్మికలను వారి యొక్క సమస్యలు, వేతనము వివరములు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గల ఇటుక బట్టిలు,నిర్మాణ స్థలములో పనిచేస్తున్న కార్మికులకు పనిప్రదేశంల లో మెరుగైన సౌకర్యాలు, కార్మికుల యొక్క పిల్లల సంరక్షణకు వసతి ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సమర్పించాలని సహాయ కార్మిక అధికారిని ఆదేశించారు. నిర్మాణ రంగం సంబందించిన కార్మిక సంఘాల నాయకులతో వచ్చే వారం సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

## సోమవారం దివ్యాంగుల ఉచిత బస్ పాస్ శిబిరం



టేకులపల్లి**(గౌతమ్ న్యూస్):** ఈ నెల 29.07.2024 తేదీలో దివ్యాంగుల ఉచిత బస్ పాసుల శిబిరం.. టేకులపల్లి బోడు సెంటర్ దివ్యాంగులకు (వికలాంగులకు) ఉచిత బస్సు పాసులు ఇవ్వబడును. ఉదయము 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం కొత్తగూడెం డిపో మేనేజర్ మలగం. దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతుంది... ఈ శిబిరం నిర్వకులు ఇసనపల్లి. శామ్యూల్, బి . నరేందర్ కుమార్ లు తెలియజేసినారు. అర్హులైన దివ్యాంగులు 1) సదరం ధ్రువీకరణ పత్రం జిరాక్స్ 2). ఆధార్ ధ్రువీకరణ పత్రం జిరాక్స్,3). ఒక ఫోటో,4). ఆన్లైన్ చార్జీ కొరకు 50 రూపాయలు వారి వెంట తీసుకు రాగలరు. ఈ వికలాంగుల బస్సు పాస్ ద్వారా తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆర్డినరీ బస్సులలో ఎక్స్ప్రెస్ బస్సులలో డీలక్స్ బస్సులలో 50% చార్జీతో రాష్ట్రమంతా తిరగవచ్చును. అని వారు తెలియజేసినారు. ఈ అవకాశాన్ని టేకులపల్లి మండలంలో ఉన్న విక లాంగులు అందరూ ఉపయోగించుకోగలరు అని కొత్తగూడెం డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలియజేశారు

## వెంటనే రెండు మెగా మినీ లెదర్ పార్కులు పునః ప్రారంభించాలని మందుల సామెల్ ,గడ్డం వివేక్ వెంకట స్వామి ని కలిసి వినతి పత్రం ఇచ్చిన

### తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ మాదిగ, మొలుగు రాజు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ గారు , చెన్నూర్ శాసన



సభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి ని కలిసి వినతి పత్రాలు సమర్పించారు.ఈనెల 23 నుంచి జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో తెలంగాణకు ప్రకటించిన రెండు మెగా మినీ పార్కులను వెంటనే ప్రారంభించి ట్రైనింగ్ పొందిన ఆర్టీజన్స్ తో పాటు దళిత , మాదిగ, మాదిగ ఉప కులాల యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ఉమ్మడి జిల్లాలలో ఉన్న లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కాకుండా దశల వారీగా రాష్ట్రమంతట లెదర్ పరిశ్రమలు స్థాపించి నూతన టెక్నాలజీకి అనుగుణంగా పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకి ఉద్యోగ, ఉపాధి కల్పించాలని కోరారు మూడు (3000) వేల కోట్ల ఈ బడ్జెట్ కేటాయించి, చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ లో ప్రకటించిన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఆర్థిక అభివృద్ధికి అంబేద్కర్ అభయ హస్తం కు 12,0000/- (పన్నెండు లక్షల ) రూపాయల స్కీం వెంటనే ప్రారంభించి మాదిగ మాదిగ ఉపకులాలను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నించాలని అన్ని ఎస్సీ నియోజకవర్గలలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు, ప్రభుత్వ చీప్ విప్ లు , ఎమ్మెల్యేలు బాబా సాహెబ్ స్ఫూర్తితో షెడ్యూల్ కులాల నిరుద్యోగ యువతి యువలకు గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన లేదర్ పరిశ్రమ భూములలో కేంద్ర రాష్ట్ర బడ్జెట్ తో నిర్మాణం చేస్తే లక్ష మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి రాష్ట్రము విడిపోయిన నాటి నుండి నేటి వరకు ఆంధ్ర రాష్ట్రము లో లిడ్ క్యాప్ సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేసి దానికి చైర్మన్ డైరెక్టర్స్ ని ఏర్పాటు చేసి నిధులు కేటాయించి చెప్పు డప్పుకు నాలుగు వేలు రూపాయలు పెంక్షన్ ఇస్తున్నారు, కెసిఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన 10సంవత్సరాలు చీకటి బతుకు బతికిన దళితులు కెసిఆర్ ప్రభుత్వనికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారం లోకి తెచ్చుకోవడం జరిగింది, కనుక తక్షణమే అన్ని అమలు చేయాలనీ కాంగ్రెస్ ప్రభుత్వన్ని కోరడం జరిగింది.

## కార్మికవర్గ హక్కుల పరిరక్షణకు పోరాటాలకు సిద్ధం కావాలి

### ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.కె.సాబీర్ పాషా.

### ఘనంగా ఏఐటీయూసీ పాల్వంచ పట్టణ 2వ మహాసభ.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** పాల్వంచ: కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం సంఘటిత అసంఘటిత కార్మిక లోకం పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఏఐటీయూసీ పాల్వంచ పట్టణ 2వ మహాసభ నిర్వహించారు. తొలుత రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం అరుణ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ కొట్లాడి సాధించిన 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా మార్చాలని కుట్రను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తుంది అని, ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మి ఆదా నీ అంబానీలకు అప్పజెప్పేందుకు తీవ్ర కృషి చేస్తుందని విమర్శించారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక జీవులకు ఏఐటీయూసీ దిక్సూచి వంటిదని, కార్మికులకు ఏ కష్టం వచ్చినా బాసటగా నిలిచే సంఘం ఏఐటీయూసీ అని, కార్మికులు, ఉద్యోగుల హక్కులు, సౌకర్యాలకు స్వాతంత్రానికి పూర్వం నుంచే పోరాడుతోందని, 8 గంటల పనివిధానం, సంక్షేమ చట్టాలను సాధించి పెటింది ఏఐటీయూసీనేనని అన్నారు. ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న చట్టాలని ప్రస్తుత మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుంట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ పరిస్థితిలో ఏఐటీయూసీ నాయకత్వంలో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జమలయ్య నరటి ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక వర్గానికి అనేక హామీలు గుప్పించిన అధికారంలోకి వచ్చినా కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికారం చేపట్టిన తరవాత అనేక పోరాటాలుతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ కుట్రలను కార్మిక వర్గం ఉద్యమాలతోనే తిప్పికొట్టి సంక్షేమ చట్టాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. నేటి పాలకులు కనీస వేతన చట్టం, పారిశ్రామిక చట్టాలను సవరణ చేయడంతోపాటు సంస్కరణలు పేరుతో ఉద్యోగులను, కార్మికులను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారని, ప్రభుత్వాల దుశ్చర్యలను కార్మికువర్గ పోరాటంతో ఎదిరించి హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు బండి నాగేశ్వరరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, మండలం కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు వి పద్మజ, భూక్య శ్రీను, ఏఐటీయూసీ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, పోగుల కోటేశ్వరరావు, ఎండ్ యూసుఫ్, సత్తెనపల్లి విజయలక్ష్మి, నరహరి నాగేశ్వరరావు, శెట్టి చేరాలు, అల్లికాంతయ్య, కోరే కృష్ణ, వై వెంకట్రామయ్య, కాసర్ల రామారావు, రాజేష్ బాబు, రామారావు, పొదిలి మంగా, ఎస్ ఏ. రెహమాన్, గౌస్, ఇట్టి వెంకట్రావు, కుర్రు రమేష్, మడుపు ఉపేంద్ర చారి, సత్యనారాయణ, వైయస్ గిరి, భూక్య విజయ్, వేముల శేఖర్, జకరయ్య, ఎస్.కె లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## జలశక్తి అభియాన్'ను పకడ్బందీగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం కలెక్టరేట్ : భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా చేపడుతున్న జలశక్తి అభియాన్ కార్యక్రమాన్ని 'క్యాచ్ ద రైన్, వేర్ ఇట్ ఫాల్స్, వెన్ ఇట్ ఫాల్స్'ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శనివారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో జలశక్తి అభియాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో క్యాచ్ థ రైన్ వెన్ ఇట్ ఫాల్స్ అంశం పై కేంద్రం ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం తీసుకోవాల్సిన చర్యల పై సమావేశంలో చర్చించారు . ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జల్ శక్తి అభియాన్ అనేది దేశంలో నీటి భద్రత మరియు నీటి సంరక్షణను నిర్ధారించే లక్ష్యంతో భారత ప్రభుత్వం యొక్క ప్రధాన కార్యక్రమం. నీటి సంరక్షణ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం, నీటి సేకరణను ప్రోత్సహించడం మరియు నీటి నిల్వ మరియు పంపిణీ కోసం మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యం. జిల్లాలో ఉన్న నీటి వనరుల ట్యాంకుల సరిహద్దులో ఎలాంటి ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో సామూహిక ఇంకుడు గుంతలు నిర్మాణం, వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణం, అటవీ పునరుద్ధరణ వంటివి చేపట్టాలని తెలిపారు. జిల్లాలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి జలశక్తి అభియాన్ క్యాచ్ థ రైన్ క్యాంపెయిన్ చేపట్టాలి అన్నారు. వర్షపు నీరు వృధా కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో అవగాహన పెంచాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలు అమలు చెయ్యాలని తెలిపారు. జల శక్తి అభియాన్ లో భాగంగా చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ చర్యలు, వాటర్ షెడ్ల అభివృద్ధి, అడవుల పెంపకం, నీటి మేనేజ్మెంట్ చర్యలు విస్తృతంగా చేపట్టాలని అన్నారు. మహిళా సంఘాలు, ప్రజలను భాగస్వామ్యం చెయ్యాలని , గ్రామసభల ద్వారా గ్రామాలలో నీటి సంరక్షణ పనులను గుర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి కిష్ట గౌడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కే చంద్రశేఖర్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విద్యా చందన, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, నీటి పారుదుల శాఖ ఈ ఈ అర్జున్ రావు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్ రవి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, పాల్వంచ ఇల్లందు మణుగూరు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్డియోపల్మోనరీ రిససిటేషన్(సీపీఆర్)దినోత్సవము అవగాహన సదస్సులో పాల్గొన్న

### జిల్లా వైద్యమరియు ఆరోగ్య శాఖ అదికారి డాక్టర్ కళావతి బాయి

మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** ప్రపంచ కార్డియోపల్మోనరీ రిససిటేషన్ దినోత్సవమును పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని నలంద డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన సమావేశానికి కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిదీగా హాజరైన జిల్లా వైద్యమరియు ఆరోగ్య శాఖ అదికారి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ సడెన్ కార్డియాక్ అరెస్ట్ (ఎస్సీఏ) అనేది గుండె లయ అపక్రమంగా మారడం





కారణంగా గుండె పనులు ఆకస్మికంగా కోల్పోవడం వల్ల శ్వాస ఆగిపోతుందని అటువంటి వ్యక్తి స్పృహ కోల్పోతాడని, తక్షణ నిర్వహణ లేనట్లయితే ఆకస్మిక గుండె పోటు వ్యక్తి మరణానికి దారి తీస్తుందని, ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ కోసం అత్యవసర నిర్వహణలో కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (సీపీర్) మరియు ఆటోమేటెడ్ ఎక్స్టర్నల్ డీఫిబ్రిలేటర్ (ఏఈడ్) ఉంటాయి. వేగంగా సరైన వైద్య సంరక్షణ అందించడం వల్ల బ్రతికే అవకాశం సాధ్యమవుతుందని తెలుపుతూ, కార్డియోపల్మోనరీ రిససిటేషన్ ఛాతీ దగ్గర నొక్కడం మరియు రెస్క్యూ శ్వాసలు ఒకదాని తరువాత ఒకటి ఇవ్వాలని, ఇవి అత్యవసర వైద్య సేవలు అందే వరకు శరీరమంతా ఆక్సిజన్తో కూడిన రక్తాన్ని ప్రసరింపజేయడంలో సహాయపడుతుందని పేరుకొన్నారు. కార్డియోపల్మోనరీ రిససిటేషన్ మరియు ఆటోమేటెడ్ ఎక్స్టర్నల్ డీఫిబ్రిలేటర్ తక్షణమే నిర్వహించబడితే సడెన్ కార్డియాక్ అరెస్ట్ (ఎస్సీఏ) నుండి బ్రతికే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని వాస్తవానికి, కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (సీపీర్) మరియు డిఫిబ్రిలేషన్ త్వరగా ప్రారంభించడం వల్ల 50% వరకు బ్రతికే అవకాశం రేటును మెరుగు పరుస్తుందని అధ్యయనాలు సూచిస్తు న్నాయని తెలిపారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (సీపీర్), ఛాతిని నొక్కడం ద్వారా గుండె నుండి శరీర బాగాలకు రక్తప్రసరణ అందించడం మొదటిదశ అని, గాలి పంపడం లేదా ఎయిర్ వే (ఎయిర్వే) -రెండవ దశ హెడ్- టిల్ట్-చిన్-లిఫ్ట్ నైపుణ్యం ద్వారా వాయుమార్గాన్ని తెరవడం. బ్రీతింగ్ (శ్వాస) - అవసరమైతే కృత్రిమ శ్వాసలను ఇవ్వాలని ఏ విధంగా చేయాలో డెమో చేసి చూపించడం జరిగింది. సమావేశములో నలందా కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ శ్రవణ్ కుమార్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఇన్ చార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, సబ్-యూనిట్ ఆఫీసర్ వి.శ్రీనివాస్, ఎంపిహెచ్ఈఓ వొబిలిశెట్టి రామకృష్ణ, కళాశాల ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రసాద్, రవి, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
ఆదివారం - 28 - జూలై - 2024

## నేటి ఆధునిక యుగంలో ప్రపంచంలో అతిపెద్ద నేరాల్లో సైబర్ నేరాలు, మత్తు పదార్థాల సేవనం ముందంజలో ఉన్నాయి

### మానవ అక్రమ నివారణ కొత్తగూడెం అధికారి శ్రీనివాస్ అన్నారు.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : నేటి ఆధునిక యుగంలో ప్రపంచంలో అతి పెద్ద నేరాల్లో సైబర్ నేరాలు, మత్తు పదార్థాల సేవనం ముందంజేలో ఉన్నాయి అని మానవ అక్రమ నివారణ కొత్తగూడెం అధికారి శ్రీనివాస్ అన్నారు. నేడు స్థానిక రామవరం సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్లో సైబర్ నేరాల అవగాహన సదస్సు లో విద్యార్థులకు ఆయన మాట్లాడుతూ నేడు సులభం గా డబ్బు సంపాదించాడానికి మానవ అక్రమ రవాణా అతి పెద్ద సాధనం గా మారిందని, ముఖ్యంగా ఆడపిల్లలకు మాయమాటలతో మభ్య పెట్టి వారిని బిచ్చగాళ్ల గా, వ్యభిచార గృహాలకు అమ్ముతున్నారని , అలాంటి మాయగాళ్ళ మాయలో పడరాదని హెచ్చరించారు. అబ్బాయిలకు గంజాయి లాంటి మత్తు ముందులకు అలవాటు చేసి వారితో నేరాలు చేయిస్తున్నారని అపరిచితుల తో జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు లైసెన్స్ తీసుకున్న తర్వాత వాహనాలు నడపాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100 కు డైల్ చేసి పోలీసుల సహాయం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్, హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, ప్రధాన అద్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టిచర్స్ నీల, ప్రసన్న, నుసరత్, ఖాజ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ వికేంద్రీకృత గోడౌన్ ను ప్రారంభించిన

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: శనివారం గోవిందరావు పేట మండలం లోని ఆధునిక వ్యవసాయ గోదాం మార్కెట్ యార్డు లో సి ఎం ఆర్ వికేంద్రీకృత గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 ఖరీఫ్ కింద సీఎం ఆర్ బియ్యం రైస్ మిల్లర్ల ద్వారా పంపిణీ చేయబడినవి వికేంద్రీకృత గోదాం నందు అనుమతించటం కొరకై ఇట్టి గోదామును ప్రారంభించడం జరిగినదని అన్నారు. ఈ కార్యక్రమంలో డి. ఎం. డిసిఎస్ఓ రాం పతి, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ ఏఈ గా మాటేటి అశోక్



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : 2016 నుంచి ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిషత్ పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా 8 సంవత్సరాలు పని చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విజిలన్స్ క్వాలిటీ కంట్రోల్ విభాగానికి ఏఈ గా మాటేటి అశోక్ బదిలీ.

## భారీ వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### మెట్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రణవేని సుజాత సత్యనారాయణ



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): పట్టణంలో వర్షాలు నిర్విరామంగా కురుస్తున్నాయని, రానున్న నాలుగు రోజుల్లో భారీ వర్షాలు మరింత పడే అవకాశం ఉన్నందున పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెట్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రణవేని సుజాత సత్యనారాయణ కోరారు. శనివారం వారు మాట్లాడుతూ రెవెన్యూ, అత్యవసర శాఖల అధికారులు అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాతావరణ శాఖ అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీచేసిన నేపథ్యంలో రానున్న మరో నాలుగు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున, నిరంతర వర్షాల కారణంగా పట్టణంలో ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో చెరువు కట్టలు తెగిపోకుండ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి అందులో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ స్తంభాల వద్ద ప్రజలు దూరంగా ఉండాలని, కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా పశువులకు, ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున దోమలు, వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పట్టణంలో తాగునీరు వర్షాల కారణంగా కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. పైప్ లైన్ లీకేజీలు వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ముఖ్యంగా ప్రజలు శిథిలావస్థలో ఉండి కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. పట్టణ ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని కోరారు.

## గవర్నమెంట్ హాస్పిటల్ లో డెంగ్యూ పాజిటివ్

### పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి

### ఆరోగ్యవిస్తరణ అధికారి ఒబిలిశెట్టి రామకృష్ణ, సబ్ సెంటర్ పిడిఎమ్ఓ డాక్టర్ రమ్య శ్రీ



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): శనివారం 17వ వార్డులోని బాబు జగ్జీవన్ రావు కాలనీ నందు, శుక్రవారం గవర్నమెంట్ హాస్పిటల్ లో డెంగ్యూ పాజిటివ్, జినక ఆదిత్య ఆరు సంవత్సరాలు, తండ్రి వీరన్న వారికి వచ్చిన సందర్భంగా, మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి విజయ్ కుమార్, మహబూబాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్ ఆదేశానుసారము, వారి ఇంటికి శనివారం ఉదయం 7:30 కు వెళ్లి ఆ ఇంటిలో పైరిత్రిమ్ స్ప్రే మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లటం, అదేవిధంగా వారి ఇంటి చుట్టూ 50 ఇండ్ల వరకు శానిటేషన్ చేస్తూ, ఇంటింటికి రాపిడ్ ఫీవర్ సర్వే చేయటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో బెస్ట్ బజార్ సబ్ సెంటర్ పిడిఎమ్ఓ డాక్టర్ రమ్య శ్రీ, ఆరోగ్యవిస్తరణ అధికారి ఒబిలిశెట్టి రామకృష్ణ, సిస్టర్ మమత ఆశ జనని, జ్యోతి, రిసోర్స్ పర్సన్ శ్యామల, మున్సిపాలిటీ జవాన్ చెడుపాక శ్రీనివాస్ వారి సిబ్బందితో కలిసి ఆ కాలనీలో ఉన్న ప్రజలందరికీ వర్షాకాలంలో వచ్చు వ్యాధుల గురించి హెల్త్ ఎడ్యుకేషన్ చేస్తూ వారికి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది

# అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### సీఐ తాటి పాముల సురేష్




టేకులపల్లి (గౌతమ్ న్యూస్): అక్రమరవాణా చేసే వారి పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సీఐ సురేష్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ( ఏ ఐ డి) సంస్థ ఆధ్వర్యంలో స్థానిక టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ క్రమ రవాణా అనేది నానాటికి వివిధ రూపాల్లో మారుమూల గ్రామస్థాయిలో కూడా పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు ముఖ్యంగా మహిళలు బాలికలను ప్రధాన లక్ష్యంగా చేసుకొని వివిధ రూపాల్లో అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. సామాజిక మాధ్యమాలలో అనగా ఫేస్బుక్ ఇంస్టాగ్రామ్ ట్విట్టర్ చాట్ రూమ్స్ తదితరాలలో మన వ్యక్తిగత వివరాలను పొందుపరచవద్దని అలా చేసినట్లయితే అక్రమ రవాణా దారులకు మనము ఒక అవకాశం ఇచ్చినట్లేనని తెలిపారు. హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలు సత్ప్రవర్తనతో మెలిగి మంచి నడవడిక తోటి ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్లి జీవితంలో స్థిరపడాలని బోధించారు సెల్ఫోన్ వినియోగాన్ని తగ్గించి పుస్తకాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వేలు కుదిరినప్పుడల్లా ఆరుబయట మైదానంలో ఆడుకుంటూ మానసిక ప్రశాంతతను పొందాలని తెలిపారు సెల్ఫోన్ విరివిరిగా ఉపయోగించడం వల్ల అనేక రకమైన మానసిక శారీరక రుగ్మతలకు లోనవాల్సి వస్తుందని చిన్న వయసులోనే అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటే జీవితం అంధకారం అవుతుందని తెలిపారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ సోషల్ మొబలైజర్ కుటుంబరావు మాట్లాడుతూ అక్రమ రవాణా విస్తరిస్తుందని అక్రమ రవాణా దారులు ఏ రూపంలోనైనా మనమీద దాడి చేయవచ్చు అని తెలిపారు అక్రమ రవాణా చేయడం ద్వారా ఆడపిల్లలను మహిళలను వ్యభిచార వృత్తి లోకి బలవంతంగా నెట్టబడుతున్నారని బాల్య వివాహాలు కూడా అక్రమ రవాణాకు ఒక కారణమని తెలిపారు బాల్య వివాహ నిరూమోలను చట్టాన్ని సమగ్రంగా అమలుపరచినప్పుడే ఆడపిల్లలు చదువుకొని అన్ని రంగాల్లో రాణిస్తారని వారిని ప్రోత్సహించాలని తెలిపారు అదేవిధంగా మానవ అక్రమ రవాణా లో మన శరీరాన్ని అవయవాలను కూడా వేరుచేసి అమ్ముతూ సామాన్య లేక జీవితాలతోటి ఆడుకుంటారని నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్ లో తెలియపరచాలి లేదా డైల్ 100 నెంబర్ కు లేదా 1098 కు ఫోన్ చేసి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఏఐడీ సంస్థ బాధ్యులు కుటుంబరావు, మాన్ సింగ్ విద్యార్థిని విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకలి తీరుస్తూ..అండగా నిలుస్తూ

### ఏడేళ్ళుగా "ఉచిత భోజనం" అందిస్తున్న శ్రీ "సత్యసాయి సేవా సంస్థ"




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): నిరుపేదలకు ఏ రోగమొచ్చినా సర్కారు దవాఖానకే వస్తారు. చుట్టు పక్కల గ్రామాల నుండి ఎక్కువ మంది జిల్లా ఆసుపత్రికి వస్తుంటారు. రోగితో పాటు కుటుంబంలో "ఎవరో ఒకరు" సహాయకునిగా ఉంటారు. సహాయకులు ప్రతి పూటకి రూ100 వరకు వెచ్చించి హోటళ్లలో తినాల్సిన పరిస్థితి ఉంది. ఆసుపత్రిలో ఉన్నన్ని రోజులు కేవలం "ఒక పూట తింటూ.." మిగతా సమయాల్లో మంచినీటితో



కడుపు నింపుకునే వారూ..ఉన్నారు. ఇలాంటి వారి "దయనీయ దుస్థితి"ని గుర్తించిన "నాగర్ కర్నూల్ సత్యసాయి సేవా సంస్థ" మధ్యాహ్నం భోజనం "జనరల్ ఆసుపత్రి" ఆవరణలో "ప్రతి రోజూ ఉచిత భోజనం" పెడుతూ ఆకలి తీరుస్తున్నారు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారిలో సగానికి పైగా రోగులు "నిరు పేదలే".. అనారోగ్యంతో ప్రసవానికి, శస్త్రచికిత్సల నిమిత్తం వచ్చిన వారు "వారం నుంచి 15 రోజుల" పాటు ఆసుపత్రిలో ఉండాల్సి ఉంటుంది. రోగికి ఆసుపత్రిలో ప్రభుత్వం ఉచితంగా భోజనం అందిస్తుంది. సహాయకుని "భోజనమే "సమస్య.. ఆసుపత్రికి దగ్గరలో ఉన్నవారు క్యారేజీ తెచ్చు కోవడమో లేదా ఇంటికి వెళ్లి తినిరావడమో చేస్తారు. చుట్టుపక్కల గ్రామాల, దూర ప్రాంతాల నుంచి వచ్చిన "పేదలు" పస్తులున్న సందర్భాలు లేకపోలేదు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఏడు సంవత్సరాలుగా.. నాగర్ కర్నూల్ శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యం 200 మందికి మధ్యాహ్న భోజనంఅందిస్తున్నారు. ఆకలితో అల్లాడిపోయే "పేదలకు" సకాలంలో అన్నం అందుతోంది. ఏరుచికరంగా ఉండటంతో ఇంటి నుంచి అన్నం తెచ్చుకునే వెసులుబాటు ఉన్నావారు కూడా "బంధువులను ఇబ్బంది" పెట్టకూడదని.. ఉచితం భోజనమే తింటున్నారు. బయట రూ. 100. చెల్లిస్తే కాని అందుబాటులోకి రాని "రుచికరమైన భోజనం" ఆసుపత్రిలో "సేవా సంస్థ" ఆధ్వర్యంలో ఉచితంగా అందుతోంది. నిరుపేదలను ఆదుకోవాలనే సంకల్పంతో.. సేవా సంస్థ కన్వీనర్: హకీం విశ్వం చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన రోగుల సహాయకులకు సకాలంలో భోజనం అందక ఎంతో ఇబ్బందులు పడతారనే అలోచన వచ్చింది. ఆరు నెలల పాటు బస్టాండ్, ఇతర ప్రాంతాలు పరిశీలించాము.. అన్ని ప్రదేశాలకంటే ఆసుపత్రి సరైన స్థలమనిపించింది. సేవా సంస్థలోని కొంతమంది మంది సభ్యుల సహకారంతోనే.. మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు,

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

### అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు .

ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: స్వచ్ఛందంగా పునరావాస కేంద్రానికి ప్రజలు తరలి రావాలని విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితిలో తప్ప ప్రజలు బయటికి రావద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు. శనివారం కన్నాయిగూడెం మండలం కంతాన్పల్లి 2వ లోలెవల్ వంతెన, గోవిందరావు పేట మండలం లోని రాఘవపట్నం దయ్యాల వాగు వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా తరలించాలని కలెక్టర్ సూచించారు. వరదల నేపథ్యంలో పునరావాస కేంద్రాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు కల్పించాలని అధికారులను సూచించారు. గోదావరికి ఎగువనున్న నుండి వచ్చే వరదకు వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తహశీల్దార్ లు, ఎంపిడివో లు తమ మండల పరిధిలోని రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో వుంటూ, ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డ్ లు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కొరారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతో రోడ్లు తెగిపోయిన, ఉధృతంగా ప్రవహించేనా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రెండు దిక్కులా బారికేడ్లు, ప్లాస్టిక్ కోన్స్, త్రెడ్ మరే ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా చూడాలన్నారు. వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ఆవకాశం ఉంటుదని కాబట్టి రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ అధికారులు విద్యుత్, ఆర్ %d% బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, ప్రొజెక్ట్ లలోని నీటి మట్టాలను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీ లు సైతం తమ పరిధిలోని చెరువుల నీటి మట్టాలను గమనిస్తూ, ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించి క్లోరినేషన్ చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఐకేపీ సీసీలు క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించి జ్వరాలు, డెంగ్యూ, ఇతర కేసులను గుర్తించి తక్షణమే జాగ్రత్తలు తీసుకుని వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సిఫారసు చేయాలన్నారు. నీటిపారుదల శాఖ సిబ్బంది ఏ ఈలు వారి వారి పరిధిలోని చెరువులను తనిఖీ చేయాలి. సందర్శించిన ఫోటోలను సమర్పించాలని, ఏదైనా అత్యవసర మరమ్మతులు అవసరమైతే వెంటనే చేపట్టి పూర్తి చేయాలి. ఈ ఈ ల ద్వారా నివేదికలను సమర్పించాలన్నారు. గోదావరి వరద నీటి మట్టం పెరుగుతోందని, ఈ వరద వల్ల ప్రభావితమయ్యే గ్రామాలు, రహదారుల గురించి, సమాచారం ప్రజలకు చేరవేయాలి. ఆ ప్రాంతంలో రవాణా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ముంపు ప్రాంతాల ప్రజలు ఎగువ సురక్షిత ప్రదేశానికి తరలించాలి. వర్షాలు మరియు పారిశుధ్యం, ఆరోగ్య సమస్యల పరంగా రానున్న 2 రోజులు మరింత క్లిష్టమైనవి. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి తేవాలని ఆదేశించారు. సాయక చర్యలు జిల్లా యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉన్నారని ప్రజలు సహకరించాలని, ప్రజల అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్. 6309842395. ల్యాండ్ లైన్ నెంబర్ 08717-293246 లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటనారాయణ, తహసిల్దార్, ఎంపి డి ఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# "మహిళా చట్టాలపై వెల్లివిరిసిన న్యాయ చైతన్యం", వేరు వేరు కార్యక్రమాల్లో పాల్గొన్న

### జడ్జీలు సీనియర్ సివిల్ జడ్జి, సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, అదనపు జూనియర్ సివిల్ జడ్జి, తిరుపతి

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): శనివారం జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన న్యాయచైతన్య సదస్సులలో జడ్జీలు పాల్గొని మహిళా చట్టాలపై చైతన్యం కలిగించడం జరిగింది.







ఈ కార్యక్రమాల్లో భాగంగా మొదటగా సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మహబూబాబాద్ వారు జైల్లో ఖైదీలతో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో 85 మంది ఖైదీలు పాల్గొనడం జరిగింది. మానుకోట సబ్ జైల్లో ఖైదీలతో జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ అయిన మౌనిక జైల్ అదాలత్ నిర్వహించడం జరిగింది. ఈ జైల్ అదాలత్ లో 3 కేసులను సెట్ అప్ చేయడం జరిగింది. శనివారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, శ్రీమతి పి మౌనికచే మహబూబాబాద్ జిల్లా కేంద్రం పరిధిలోని వెంకటేశ్వర స్వామి టెంపుల్ దగ్గర గల ప్రభుత్వ బాలికల ఫార్మసీ కళాశాలలో విద్యార్థినిలకు మహిళా చట్టాలపై న్యాయ చైతన్యం కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలికలకు పోక్సో చట్టం, బాల కార్మిక చట్టం, బాల్యవివాహాలు, మహిళల అక్రమ రవాణా మొదలైన ఆకృత్యాల గురించి సవివరంగా విద్యార్థినిలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ స్వప్నారెడ్డి పాల్గొన్నారు. కేసముద్రం మండలం, జిల్లా పరిషత్తు సెకండరి పాఠశాల తాళ్లపూసపల్లిలో జరిగిన మరొక న్యాయచైతన్య సదస్సులో అదనపు అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ జడ్జి తిరుపతి పాల్గొని మహిళా చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మురళీధర్ రాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య పాల్గొని కార్యక్రమాన్ని విజవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నింటిని ప్రిన్సిపల్ జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ పర్యవేక్షించారు.

## మానుకోట జిల్లాకి మెదటి సారి వస్తున్నా డాక్టర్ బెల్లయ్య నాయక్ కి స్వాగతం సుస్వాగతం




మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఎస్టీ ట్రైబల్ ఫైనల్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన మా అభిమాన నాయకుడు పేదల పెన్నిధి మంచి మనసున్న మహారాజు ప్రతి ఒక్కరిని మంచి మనసుతో ఆహ్వానిస్తు, అందరినీ కలుపుకొని పనిచేస్తున్న డాక్టర్ బెల్లయ్య నాయక్ మొదటిసారి మహబూబాబాద్ కు విచ్చేస్తున్న సందర్భముగా అతనికి స్వాగతం సుస్వాగతం. సన్మాన కార్యక్రమానికి ఆహ్వానిస్తున్న పార్లమెంట్ సభ్యులు ఫోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి, మన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆహ్వానించి సన్మాన కార్యక్రమం చేయడం జరుగుతున్నది కావున ఈ సన్మాన కార్యక్రమం బ్రహ్మంగారి గుడి కళ్యాణ మండపంలో జరుగును. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనస్ఫూర్తిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో మహబూబాద్ అర్బన్ అధ్యక్షులు గణపురం అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బండి వెంకన్న, 26.వ వార్డు అధ్యక్షులు బట్టు దేవ్ సింగ్ టౌన్ ఉపాధ్యక్షులు, 26 వ వార్డ్ నాయకులు వంగూరి పరశు రాములు, భూక్య సురేష్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్, రమణబోయిన వీరన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు నున్న రాంబాబు, మారేడి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రమ్య, రాపాక పద్మ, కురపాటు శోభ, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ పీజీ కాలేజ్ కు భూమి కేటాయించాలని కలెక్టర్ ను కోరిన

**బోడ రమేష్ నాయక్**

**లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు,**

**దేవోజి నాయక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కాకతీయ యూనివర్సిటీ**



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): శనివారం మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను కలిసి వినతి పత్రంతో పాటు కాకతీయ యూనివర్సిటీ నుండి తీసుకువచ్చిన రిక్వెస్ట్ లెటర్ ను అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా ఈ జిల్లాలో విద్యాభివృద్ధి కోసం 2013 వ సంవత్సరంలో మహబూబాద్ పట్టణానికి యూనివర్సిటీ పీజీ కాలేజ్ మంజూరు కావడం జరిగింది. అప్పుడు ఐదు కోర్సులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇప్పటివరకు నడిపిస్తున్నారు. గతంలో 2017 సంవత్సరంలో కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాల కోసం మహబూబాబాద్ మండలం గుమ్మనూరు శివారులోని సర్వే నెంబర్ 287లో ఏడెకరాల 30 భూమిని ప్రభుత్వం కేటాయిస్తే ఆ సమయంలో కరోనా ప్రభావం వల్ల కలెక్టర్ కేటాయించిన భూమిపై వెళ్లలేకపోవడం వలన అదే అదునుగా చూసుకుని అప్పటి భూకబ్జాదారులు పీజీ కళాశాలకు ఇచ్చిన భూములను కబ్జా చేసుకుని అమ్ముకున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ యూనివర్సిటీ పీజీ కళాశాలకు 12 ఎకరాలు భూమిని కేటాయించి మహబూబాబాద్ గిరిజన జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరగా దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.


## మృతుల కుటుంబాలను పరామర్శించిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): కేసముద్రం స్టేషన్ కిష్టాపురంకి చెందిన వృక్షాల పూర్ణానంద(లేట్) భార్య వృక్షాల లీలా కుమారి హైదరాబాద్ లోనీ ఈఎస్ఐ హాస్పటల్లో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించగా విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి లీలా కుమారి ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్. అదేవిధంగా కేసముద్రం స్టేషన్ పాషా టైలర్ షాప్ యజమాని పాష తండ్రి నబీబ్ సాబ్ శుక్రవారం అనారోగ్యంతో మరణించగా వారి ఆర్థీవో దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులైన మృతుడి భార్య అఫ్జల్, వారి కుమారులు పాష, రఫీ, అక్బర్, సైదులు, మనవలు సాజిద్ భాష లను పరమశించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతిని తెలిపిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎండి రఫీ, మాజీ వార్డు సభ్యులు వనపర్తి లలిత, అలీ తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటలో కుక్కల బేరడా నుంచి కాపాడండి

**మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న**



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని కుక్కల నియంత్రణ కొరకు శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కి వినతి పత్రం సమర్పించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న. మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో ఇటీవల కాలంలో కుక్కల బెడద వలన ప్రజలపై, చిన్న పిల్లలపై దాడుల వలన ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్న దృష్ట్యా పురపాలక సంఘం తరుపు నుండి యానిమల్ బర్త్ కంట్రోల్ ద్వారా కుక్కల పెంపుదల నియంత్రణ చేయడం జరుగుతున్నది అయినప్పటికీ తిరిగి వాటిని తీసుకువచ్చిన ప్రాంతాల్లో విడిచిపెట్టడం జరుగుతుంది. కావున కుక్కల వలన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు కుక్కలకు ఒక ప్రాంతంలో ఆవాసం ఏర్పాటు చేసి పట్టణంలో వేస్టేజ్ ఫుడ్ ను అందించి పట్టణం నుండి వాటిని పూర్తిగా అక్కడికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి కుక్కల నియంత్రణ కోసం మున్సిపల్, వెటర్నరీ అధికారులతో సమావేశం నిర్వహించి సలహాలు సూచనలు మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు దండెబోయిన బుజ్జి వెంకన్న, భూక్య శ్రీను, దౌలాగర్ శంకర్, కోడి శ్రీనివాస్, అంబాల శివకుమార్, భూక్య రవి, జిల్లా నాయకులు ఉన్నారు.

## బోల్తా పడ్డ సిమెంటు లారీ



నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): మండలంలోని శనిగరం హై స్కూల్ ఎదురుగా ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో సిమెంటు లారీ అదుపుతప్పి బోల్తా పడింది సూర్యాపేట జాన్ పహాడ్ నుంచి పసరకు వెళ్తు సిమెంటును తరలిస్తున్న 14 చక్రాల లారీ ఎదురుగా వస్తున్న లారీని తప్పించపై బోల్తా పడింది ఈ సంఘటనలో ఎవరు గాయపడలేదని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు..

# చట్టాలను నిరంతరం అధ్యయనం చేయాలి

**ఐఏఎల్ స్టడీ సర్కిల్ లో కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్.**




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : న్యాయవాదులు నిరంతరం చట్టాలను అధ్యయనం చేయాలని కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత పాటిల్ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. కొత్తగూడెం ఐఎంఏ హాల్ నందు సీనియర్ న్యాయవాది వై. ఉదయ భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ( ఐఏఎల్ ) జిల్లాస్థాయి స్టడీ సర్కిల్ కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత యుగంలో చట్టాలు రోజురోజుకీ మారుతున్నాయని, హైకోర్టు ,సుప్రీంకోర్టులో తీర్పులు కూడా చాలా వస్తున్నాయని కనుక న్యాయవాదులు చట్టాలతోపాటు తీర్పులను కూడా నిరంతరం అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సత్వర న్యాయంకోసం న్యాయవాదులందరూ కృషి చేయాలన్నారు. మూడవ అదనపు మెజిస్ట్రేట్ శివానాయక్ మాట్లాడుతూ కొత్తగా తీసుకువచ్చిన చట్టాలలో ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ చాలా ప్రాముఖ్యమన్నారు. గతంలో ఉన్న చట్టాలకు ఇప్పుడు ఉన్న చట్టాలకు తేడాలను న్యాయవాదులు గుర్తించాలన్నారు. సీనియర్ న్యాయవాదులు గంటా విద్యా సాగర్ రెడ్డి , కెవికె గుప్తా లు మాట్లాడుతూ నూతన చట్టాలతో సత్వర న్యాయం బదులుగా న్యాయం మరింత ఆలస్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించడానికే చాలా సమయం పడుతుందని, ఈ కొత్త చుట్టాలు తీసుకురావటం కారణంగా న్యాయవాదులు, పోలీస్ అధికారులు కొంత గందరగోళానికి గురై ఇంకా జాప్యం జరిగే అవకాశం ఉందన్నారు.బ్రిటీష్ పాలనలో తెచ్చిన రాజ ద్రోహం లాంటి కేసులను 120 బి సెక్షన్లను కూడా వివిధ పార్టీలు వ్యతిరేకించాయని ,ఇప్పుడు దాని స్థానంలో దేశద్రోహంగా పేరు మార్చి , శిక్షణ రెట్టింపు చేయడాన్ని ప్రజానీకం వ్యతిరేకిస్తుందన్నారు. 498 బి సెక్షన్ కింద భార్యాభర్తలు ఆవేశంలో కేసులు పెట్టుకున్నప్పుడు రాజీ పడే అవకాశం లేకపోవడం కారణంగా కుటుంబ వ్యవస్థ నాశనమై దేశమునుగడకు నష్టమన్నారు. ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోట్ల మాధవరావు, బొమ్మగాని ప్రభాకర్ లు మాట్లాడుతూ ప్రతిపక్షాన్ని సభలో ఉండనీయకుండా , న్యాయ కోవిదులను, న్యాయాధిపతులను, ప్రజలను సంప్రదించకుండా చట్టాలను మార్చటం సరి కాదన్నారు. అప్రాజస్వామికంగా వచ్చిన ఈ చట్టాలను సవరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్ మాట్లాడుతూ భారతదేశంలో 70 శాతం మంది ప్రజలకు చట్టాల మీద అవగాహన లేదన్నారు. విజ్ఞానవంతులైన వారికే చట్టాల మీద అవగాహన ఉండదన్నప్పుడు సాధారణ ప్రజలకు ఏ విధంగా అవగాహన ఉంటుందో చట్టాలు తెచ్చిన వారికే తెలియాలన్నారు. ఇప్పటికే భారత దేశవ్యాప్తంగా కొన్ని కోట్ల కేసులు కోర్టుల్లో పెండింగ్లో ఉన్నాయని ఈ నూతన చట్టాలు తీసుకువస్తే న్యాయం ఇంకా ఆలస్యమయ్యే అవకాశం ఉందన్నారు. బిజెపి ఏ చట్టాలను తీసుకొచ్చిన అవి వివాదాస్పదమవుతున్నాయని, ప్రజలకు వ్యతిరేకమైన చుట్టాలను తీసుకురావడానికి బిజెపి కంకణం కట్టుకున్నట్లు తెలుస్తుందన్నారు. సెక్యులర్ భావాలను రూపుమాపటానికి ఆర్ఎస్ఎస్ మతఛాందస భావాలను ప్రజల మీద రుద్దడానికి చట్టాలను తెస్తున్నారని ఆయన విమర్శించారు. ధనికులకు, టెక్నాలజీని మైంటైన్ చేయగలిగే వారికి నూతన క్రిమినల్ చట్టాలు అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తుందన్నారు. ఇప్పటికైనా చట్టాలను అవగాహన కల్పించి అమలు చేయటానికి సాహసించాలని ఆయన ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మేము చట్టాలకు, శిక్షలకు వ్యతిరేకం కాదని, తప్పు చేసినవారికి శిక్ష పడాల్సిందేనని, కానీ అప్రజా సమీకంగా అమాయకులను శిక్షించడానికి మాత్రం వ్యతిరేకం అన్నారు. ప్రజలకు అనుకూలమైన చట్టాలు తెస్తే వ్యతిరేకత రాదని , ప్రజలకు అవగాహన వచ్చేవరకు ఈ చట్టాలను రద్దుచేసి మరలా ప్రజా ఆమోదంతో ప్రజా అనుకూల కొత్త చట్టాలను తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ భానుమతి, జూనియర్ సివిల్ జడ్జ్ రామారావు , రెండవ అదనపు మెజిస్ట్రేట్ సాయి శ్రీ, పీపీలు ఆర్ విజయ్ కుమార్, నాగిరెడ్డి, పోసాని రాధాకృష్ణమూర్తి , బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, భాగం మాధవరావు, మునిగడప వెంకటేశ్వర్లు, తోట మల్లేశం, ఉప్పుశెట్టి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి అనుమానాస్పద మృతి



నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): మండల కేంద్రానికి చెందిన వడ్లూరి సత్యం 39 అనే వ్యక్తి మతిస్థిమితం లేక వరంగల్లో రైల్వే ట్రాక్ పై పడుకోగా అటుగా వస్తున్న రైలు సత్యమును ఢీకొట్టడంతో తల మొండెం వేరు అయి మరణించాడు తెలంగాణ ఉద్యమంలో హైదరాబాదులోని సాగరహారంలో పోలీసుల లాటి దెబ్బలు తిని ఆరోగ్య రీత్యా ఇబ్బంది పడుతున్నాడని అతని బంధువులు వాపోయారు సెప్టెంబర్ 30-2012 రోజు హైదరాబాద్



సాగరహారం లో ఔరే క్ దక్క తెలంగాణ పక్క అంటూ ఓరెత్తిన రోజు ఆ హోరులో లక్షలాదిగా చేరుకున్న ప్రజలలో ఒక గొంతై నినాదించి పోలీసు తూటాలకు లాఠీలకు ఎదురొడ్డి పోరాడిన ఓ ఉద్యమ వీరుడు వడ్లూరి సత్యం నీకు జోహార్లు ఆరోజు జరిగిన లాఠీచార్జిలో తెలంగాణ వచ్చుడో నేను సచ్చుడో అని నీవు చూపించిన తెగువకు లాటిలు మీ శరీరంపై ఝులిపించగా అచేతన స్థితిలో పడిపోయిన నిన్ను ఉద్యమ బిడ్డలమైన మేము కాపాడుకుంతిమి కానీ నీపై పడ్డ లాఠీ దెబ్బల వల్ల మానసికంగా కృంగిపోతివి నీ బాధలు ఎవరితో పంచుకోకుండా అనంత లోకాలకు వెళ్లిపోతివి మమ్మల్ని అంతా కన్నీటి సంద్రం చేస్తివి అని అతని స్నేహితులు కన్నీళ్ళ పర్యంతమయ్యారు దీనిపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది మృతునికి భార్య రాణి కూతురు ఉన్నారు దీంతో మండల కేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నందిగామ చైతన్య డిగ్రీ కళాశాల నందు " ర్యాగింగ్ - డ్రగ్స్ " పై జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు కు ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జ్ లక్ష్మీరాజ్యం పాల్గొనిరు




నందిగామ (గౌతమ్ న్యూస్): మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో, నందిగామ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ శ్రీ ఎక్కిరాల హనుమంతరావు గారి అధ్యక్షతన నందిగామ చైతన్య డిగ్రీ కళాశాల నందు " ర్యాగింగ్ - డ్రగ్స్ " పై జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు కు ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జ్ లక్ష్మీరాజ్యం పాల్గొని,మద్యపానం,ధూమపానం, గంజాయి, కొకైన్, హెరైన్ వంటి మత్తు పదార్థాలకు, దూరంగా ఉండాలని,మరియు కళాశాల ఓపెనింగ్ సందర్భంలలో సీనియర్ విద్యార్థులు,జూనియర్ విద్యార్థులను ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని, విద్యార్థులను మనస్థాపానికి గురి చేయడమే ర్యాగింగ్ అని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, సందేశం ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ శ్రీ ఎక్కిరాల హనుమంతరావు నందిగామ ఎస్ఐ-2 పండు దొర ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ సీనియర్ న్యాయవాదులు శ్రీ గుర్రాల వెంకటరత్నం శ్రీ కొమ్మినేని మౌళేశ్వరావు షేక్ ఆజాద్ కళాశాల యాజమాన్యం వారు, మండల న్యాయ సేవాధికార సంస్థ వారు, పత్రిక విలేకరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ జిల్లా నందిగామ డివిజన్ పశుసంవర్ధక శాఖ ఇన్చార్జ్ డిడి. డాక్టర్.కృష్ణమూర్తి చందర్లపాడు మండలంలోని చందర్లపాడు (వి.డి), పొక్కునూరు, కొడవటికల్లు, గ్రామాల లో గల పశువైద్యశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు





నందిగామ (గౌతమ్ న్యూస్): పశువైద్యశాలలోని రికార్డులను తనిఖీ చేశారు. నిర్దేశించిన పశువులకు, జీవాలకు, గోవులకు సమయానికి వ్యాక్సిన్ వేయాలని అధికారులను ఆదేశించారు. సరైన సమయానికి వ్యాక్సిన్ వేయకపోతే తగు చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో డాక్టర్. జ్యోతి బాబు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్స్ లో ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల విద్యార్థుల అవగాహన కార్యక్రమంటౌన్ సీఐ పెండ్యాల దేవేందర్



మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు సైబర్ నేరాల పట్ల విద్యార్థుల అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు వివరించాలని మహబూబాబాద్ టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ అన్నారు. మానుకోట జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత రక్షణ, సైబర్ క్రైం, ఆన్లైన్ మోసాలు అంశాలపై ఈరోజు శ్రీచైతన్య పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు మహబూబాబాద్ టౌన్ ఎస్.ఐ చల్ల అరుణ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా సీఐ దేవేందర్ మాట్లాడుతు మహిళలకు విద్యార్థినిలకు రక్షణ కోసమే షీ టీం ఉన్నాయని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ఎడ్యుకేషన్ అవేర్నెస్‌తో పాటు జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు, మహిళల భద్రత రక్షణ,100 డైల్ , సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాలు, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి వివరించారు. మొబైల్ ఫోన్ వలన కలిగే అనర్థాలపై, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థి, విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ చల్ల అరుణ, పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం బీసీలను విస్మరించింది కాని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు బడ్జెట్లో పెద్దపీట వేసింది

**పింద్రాల రాందాస్ రాష్ట్ర ఓబీసీ జాయింట్ కో-ఆర్డినేటర్**



మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సగభాగం ఉన్న బీసీలను గత పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది కానీ బీసీలపై చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం ఏకైక ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అందుకనే ఈ బడ్జెట్ లో బీసీ సంక్షేమానికి 9200 కోట్లు ప్రకటించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అదేవిధంగా తెలంగాణ ఏర్పడ్డాక బీసీలకు అత్యధిక బడ్జెట్ ప్రకటించినటువంటి ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించింది ఇందుకు గల కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలపై చూపిస్తున్న ప్రేమ అభిమానాలు, ముందు ముందు కూడా బీసీ కులాలను అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తూ ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులుకు ప్రత్యేక ధన్యవాదాలు.

## చాకరిమెట్లలో భక్తులు ప్రత్యేక పూజలు



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివ్వంపేట మండలం ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శివ్వంపేట మండలం చాకరిమెట్లలో వెలసిన శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం నాడు భక్తుల సందడి నెలకొంది ఉదయం నుండి వివిధ ప్రాంతాల నుండి భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు .దేవస్థానం అర్చకులు వారికి అర్చనలు అభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి .హారతులు అందజేశారు. అనేకమంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాల మండపంలో వ్రతాలు చేయించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పక్కనే ఉన్న రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .దర్శనం కోసం వచ్చిన ప్రముఖులకు దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ, స్వాగతం పలికారు దర్శన భాగ్యం కలిగిన వారందరికీ ఆయన తీర్థప్రసాదాలు అందజేశారు .భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యనిర్వాహణాధికారి సారా శ్రీనివాస్, అన్ని ఏర్పాట్లు కల్పించారు .దాతల సహకారంతో అన్నదాన వితరణ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు దేవ దత్తు శర్మ ,అర్చకులు ప్రభురాజ శర్మ ,శ్రీ వత్సవ శర్మ, దేవి శ్రీ శర్మ, శ్రీ హర్ష శర్మ, శ్రీ చరణ. సిబ్బంది రామకృష్ణ , శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక


# నందిగామ నారాయణ ఈ - టెక్నో స్కూల్ లో ఘనంగా ఈ - కిడ్స్ " " ట్విన్నింగ్ డ్రెస్ కాంపిటేన్






నందిగామ **(గౌతమ్ న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం రైతుపేట లో గల నారాయణ ఈ - టెక్నో స్కూల్ లో ప్రిన్సిపాల్ కుమారస్వామి వారి ఆధ్వర్యం లో చిన్నారులు ఈ - కిడ్స్ " డ్రెస్ కాంపిటేన్ " వేడుకలు ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు రంగు, రంగుల దుస్తువులు ధరించి ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో ఏజియం.హరీష్ , ఆర్ ఐ. పవన్ కుమార్, ఈ - కిడ్స్ కో - ఆర్డినేటర్ హెప్సీబ, ఈ - కిడ్స్.వైస్.ప్రిన్సిపల్ చంద్ర హారిక, ఎఓ. మహేష్ , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చిన్నారులు ,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై తాహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించిన ఐజెయూ గార్ల ప్రతినిధులు




మానుకోట జిల్లా/గార్ల **(గౌతమ్ న్యూస్):** అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉంటున్న జర్నలిస్టుల ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని గార్ల మండల టియుడబ్ల్యూజే (ఐజేయు) కన్వినింగ్ కమిటీ తరఫున మండల తహసీల్దార్ ఆఫీస్ ముందు విలేకరులు ధర్నా నిర్వహించి, గార్ల తాహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఏజెన్సీ ఏరియాలో ఉన్న జర్నలిస్టుల అందరికీ ఇల్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అక్రిడేషన్ కార్డు విలేకరులందరికీ ఇవ్వాలని, విద్యా వైద్య సౌకర్యం అందరికీ సౌకర్యం కల్పించాలని, రైల్వే రాయితీలు కల్పించాలని, తదితర డిమాండ్లతో హక్కులతో గార్లలో బైక్ ర్యాలీ నిర్వహించి, తహశీల్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల టి.యు.డబ్ల్యూ.జే (ఐజేయు) నాయకులు, రావూరి ప్రశాంత్ రాము, శంకర్, నేళం శ్రీను, వజ్రం నాగేశ్వరరావు, దువ్వ సతీష్ కొండల్, శ్రీకాంత్ తదితరులు నాయకత్వం వహించారు.

# బాలాజీ టెక్నో స్కూల్లో ఘనంగా బోనాల పండుగ





నర్సంపేట **(గౌతమ్ న్యూస్):** బోనాలు మన తెలంగాణ అస్తిత్వాన్ని తెలియజేసే పండుగ, మహంకాళి దేవతకి భక్తి శ్రద్ధలతో బోనాన్ని నైవేద్యంగా సమర్పిస్తూ ఘనంగా జరుపుకునే పండుగ అని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ అంద్రు రాజేంద్ర పసాద్ రెడ్డి అన్నారు. లక్నపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో విద్యార్థులకు బోనాల పండుగ పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన మినీ బోనాలు ఉత్సవాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడారు. విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ దుస్తులను ధరించి బోనాలను చేసుకొని రావడం చూపరులను ఆకర్షించింది. ఈ సందర్భంగా బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ మన హైందవ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థి దశలోనే తెలుసుకోవడం అవసరమని, ఇలాంటి పండుగలు కుటుంబ వ్యవస్థని పటిష్టం చేసుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం విద్యార్థినులు పాయసాన్ని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు....







మెదక్, **(గౌతమ్ న్యూస్):** కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన కె దేవయ్య కుమారుడు కుంటి దినాకర్ జన్మదిన వేడుకలు శనివారం ఆయన గృహమందు 18వ సంవత్సరంలో కి సందర్భంగా జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లిబర్టీ యూత్ సభ్యులు ఎస్ దాసు, నేత కుమార్, కుటుంబ సభ్యులు దేవయ్య, దీవెన, లక్ష్మి, ప్రశాంత్, ప్రవీణ్ , సప్న, అనన్య బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# 26వ సారి ఓ నెగిటివ్ రక్తదానం చేసిన సిద్దార్థ.



హన్మకొండ **(గౌతమ్ న్యూస్):** హసనపర్తి , హనుమకొండ జిల్లాకు చెందిన విజయలక్ష్మి - కుమారస్వామి దంపతుల కుమారుడు " సిద్దార్థ " అమృత పిల్లలు హాస్పటల్ హనుమకొండ లో చికిత్స పొందుతున్న తొమ్మిది నెలల బాబు ప్రజ్వల్ కు అత్యవసరంగా ఓ నెగిటివ్ రక్తం అవసరం ఉండగా , ఓ నెగిటివ్ రక్తం దొరకక ఇబ్బంది పడుతూ కుటుంబ సభ్యులు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నెరాజు (స్విమ్మర్ రాజు ) సంప్రదించగా , వెంటనే ఓ నెగిటివ్ రక్తదాత సిద్దార్థ్ కు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి , సంరక్ష బ్లడ్ సెంటర్ హనుమకొండ కు వెళ్ళి 26వ సారి రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసిన " సిద్దార్థ " ను బ్లడ్ డోనర్ , బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , తూనం రాము , బిటుకూరి యాకయ్య లు అభినందించారు.

# గీత కార్మికుల సంక్షేమం విస్మరించిన తెలంగాణ బడ్జెట్

## మోకుదెబ్బ నాయకులు రమేష్ గౌడ్



నర్సంపేట **(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట మండలం సర్వాపురం గ్రామం లోని గౌడ కులస్తుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ ఆలయం ఆవరణలో జిల్లా కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క కల్లు గీత వృత్తి దారులకు 68 కోట్లు, నీరా ప్రాజెక్టు కోసం 25 కేటాయించిందన్నారు.గీత కార్మికుల సంక్షేమ కోసం ఐదు వందల కోట్లు అవసరం కాగా అరవై ఎనిమిది కోట్లు ఎలా సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. ప్రతి జిల్లాలో నీరా కేఫ్ లు ఏర్పాటు చేస్తే 100 కోట్లు అవసరం కాగా 25 కోట్లు మాత్రమే ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో కార్పొరేషన్ ఏర్పాటు చేసి, దాని ద్వారా గీత కార్మికులకు రుణాలు మంజూరు చేసిందని గుర్తు చేశారు. అలాంటి సౌకర్యం గత పదేళ్లుగా లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ బహిరంగ సభలో వెయ్యి మంది గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగతా కార్మికులందరికి ఉచితంగా సేఫ్టీ మోకులు అందించాలని ఆయన కోరారు. అదే విదంగా గతంలో పెండింగ్ లో ఉన్న 7 కోట్ల 90 లక్షలు మంజూరు చేసున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని వెంటనే ఆ హామీ అమలాయ్యేల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తాటి, ఈత చెట్ల పెంపకం, నీరా పరిశ్రమ అభివృద్ధి కోసం బడ్జెట్ సవరించి ఐదు వేల కోట్ల రూపాయలు కేటాయించాలని,తాటి, ఈత చెట్ల పై నుంచి పడి చనిపోయిన, శాశ్వత వికలాంగులయినా వారికి ఇచ్చే ఎక్స్ గ్రేషియా 5 నుండి 10 లక్షలకు పెంచాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్,జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్,మాచర్ల ఐలుమల్లు గౌడ్,రామగోని సుధాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగె మల్లేశం గౌడ్,కోశాధికారి మర్ద గణేష్ గౌడ్,మండల అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగాభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## పి.డి.ఎస్.యు. యూనివర్సిటీల జాతీయ కన్వీనర్ ఎస్. నాగేశ్వరరావు



ఖమ్మం **(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్య రంగానికి సరిపడా నిధులు కేటాయించకుండా విద్యారంగా అభివృద్ధిని రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, విద్య రంగాన్ని పరిరక్షించుకోవడానికి విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని పి.డి.ఎస్.యు. యూనివర్సిటీల జాతీయ కన్వీనర్ ఎస్. నాగేశ్వర్ రావు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ ఆఫీసులోనీ రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు పి.రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన ఎస్.నాగేశ్వర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా విధ్వంసానికి గురైన విద్యారంగాన్ని గాడిలో పెట్టి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అరకొరగా 7.3% నిధులు కేటాయించడం విద్యారంగాన్ని విస్మరించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం లోని విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయలలో విద్యా ప్రమాణాలు దెబ్బతిని పూర్తి సంక్షోభంలో కూరుకుపోయిందనీ అన్నారు. విద్యారంగానికి కేటాయించిన నిధులు విద్యాసంస్థల నిర్వహణకు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది జీతభత్యాలకు మాత్రమే సరిపోతాయి తప్ప విద్యారంగ నాణ్యత ప్రమాణాలు, పరిశోధనల అభివృద్ధికి ఏమాత్రం సరిపోవని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్మెంట్ ,మెస్, కాస్మోటిక్ చార్జీలు తక్షణమే విడుదల చేయాలని, స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్ కు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రెసిడెన్షియల్స్ కు స్వంత భవనాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలకు నిలయాలుగా మారిన ప్రభుత్వ యూనివర్సిటీలు, కళాశాలలు, సంక్షేమ హాస్టల్స్, గురుకులాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. ఆజాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహా రావు, కాంపాటి పృధ్వి, సహాయ కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి సురేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, సుమంత్ ,గణేష్, అనిల్, నరేందర్, సతీష్, తిరుపతి, రాకేష్, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధిని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

## సమతుల్యత శాస్త్రీయత వికేంద్రీకరణ లోపించిన రాష్ట్ర బడ్జెట్


## యంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



వరంగల్ **(గౌతమ్ న్యూస్):** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలయ్యే విధంగా రాష్ట్ర బడ్జెట్ ను సవరించి ఇచ్చిన మాటలను నిలుపుకోవాలని లేకపోతే తగిన గుణపాఠం తప్పదని యంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో చారిత్రాత్మక వరంగల్ జిల్లా అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు అలాగే ఉపాధి పరిశ్రమల రూపకల్పనలకు, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలను, నిరుద్యోగులకు, మహిళలకు, కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు అనుగుణంగా బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. గత నియంతృత్వ పాలన నుంచి విముక్తి అయి ప్రజా పాలన ఏర్పాటు చేసాం అని చెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో కేసిఆర్ కు , రేవంత్ రెడ్డి పాలనకు ఏ మాత్రం తేడా లేదని అందుకు ప్రత్యక్ష నిదర్శనం ఈ రాష్ట్రం బడ్జెట్ అని వరంగల్ జిల్లా అభివృద్ధికి కనీస కేటాయింపులు చేపట్టలేదని, ఈ బడ్జెట్లో సమతుల్యత , శాస్త్రీయత, వికేంద్రీకరణ లోపించిందని అంకెల్లో గారడి, మాటల్లో గొప్ప ,చేతల్లో దిబ్బగా ఉందని అన్నారు. రాష్ట్ర జనాభాలో 54- 60 శాతం ఉన్న బిసిలకు ఈ బడ్జెట్ లో కెటాయించిన నిధులు 9200 కోట్లు అంటే బిసి సమాజం అంటే కాంగ్రెస్ పాలకులకు ఉన్న ప్రేమ ఎంతో ఈ బడ్జెట్ బట్టబయలు చేసిందన్నారు అందుకే తక్షణమే కుల గణన చేపట్టాలని కోరుతే పైకి ఓట్ల కోసం హామీ ఇచ్చి ఆచరణలో జనగణన లో కుల గణన కోసం నిధులు కెటాయించి ఎప్పటి నుంచి మొదలుపెట్టుతారో చెప్పకుండా కప్పదాటు చర్యలకు పాల్పడటం కాంగ్రెస్ పాలకులకు క్షంతవ్యం కాదని హెచ్చరించారు. ఈ బడ్జెట్ లో హైదరాబాద్ నగరం మీద కెటాయించిన నిదుల దామాషా ప్రకారం యావత్ రాష్ట్రంలోని మిగిలిన కార్పొరేషన్ లకు నిధులు కెటాయించక పోవటం, గ్రామీణ అభివృద్ధికి నిదుల కెటాయింపు లేకుండా ఏ రకంగా అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతుందో శాసనసభ లో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. జనాబా లో సగభాగంగా ఉన్న మహిళా శిశు సంక్షేమ అభివృద్ధికి కేవలం 2736 కోట్లు కెటాయించటం శాస్త్రీయత అనిపించుకొంటుందా అని అన్నారు. ఒకవైపు అనేక రకాల జబ్బులు పెరిగి కరోనాతో ఆరోగ్య సమస్యలకు గురైన తెలంగాణ సమాజం ప్రైవేటు హాస్పిటల్ దోపిడీకి గురైవుతుంటె, మరోవైపు ఆరోగ్య శ్రీ నిధులు 10 లక్షలకు పెంచామని గొప్పలు చెపుతూ చేతల్లో వైద్య ఆరోగ్య రంగానికి ఈ బడ్జెట్ లో 11, 468 కోట్ల రూపాయలు కెటాయించటం సమతుల్యత ఎలా అవుతుంది అని అన్నారు. బడ్జెట్ విద్యారంగానికి 30శాతం నిధులు కెటాయించి అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వాల మాదిరిగానే సవితి ప్రేమ చూపించింది అని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే వెన్నెముక అయిన యువజన సంక్షేమానికి మొత్తంగా ఈ బడ్జెట్ మొండి చేయి చూపించింది అని, ఉద్యోగం, ఉపాధి, నిరుద్యోగ భృతి అటకెక్కింది అని ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తుంది అని అన్నారు. ఖమ్మంలో సభ పెట్టి చేయూత కింద నెలకు 4000, 6000 రూపాయలు పెన్షన్ పెంచుతాం అని ఓట్లు అయిపోగానే ఆ వాగ్దానాలు బుట్టదాఖలు చేశారా బడ్జెట్ లో నిధులేవి అని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ 2500, ఆటో డ్రైవర్ లకు సంవత్సరం నకు రూ 12 000 ఓట్లు కొల్లగొట్టడానకేనా అని మొత్తం రూ2,91,191 కోట్ల బడ్జెట్ కాంట్రాక్టర్ల జేబులు నింపే బడ్జెట్ తప్ప పేద ప్రజల బడ్జెట్ కాదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్ ను సవరించి ఇచ్చిన హామీలు అమలుపరిచే విధంగా సమతుల్యత పాటించాలని డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ..ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం




హైదరాబాద్ **(గౌతమ్ న్యూస్):** జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం అన్నారు. శనివారం యాదగిరిగుట్ట ,హైదరాబాదులో వేర్వేరుగా తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం ప్రథమ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించడంతోపాటు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ప్రకటించినట్లు చెప్పారు. గత ప్రభుత్వాని కంటే భిన్నంగా జర్నలిస్టులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం విజన్ తో ముందుకెళ్తుందన్నారు. తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ మాట్లాడుతూ ఆగస్టు 21న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే రాష్ట్ర మహాసభకు మాదిగ, మాదిగ ఉపకులాల జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో టిఎంజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్, కార్యదర్శులు అంకగళ్ల కరుణాకర్, సుక్క అశోక్, దుబ్బ నాగేష్, రాష్ట్ర నాయకులు బొల్లె రాజన్న, మచ్చ రమేష్, శంకర్, నరసింహ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు ప్రతిష్టమైన భద్రత ఏర్పాట్లు



హైదరాబాద్ **(గౌతమ్ న్యూస్):** హైదరాబాద్ లో అదివారం ,సోమవారం నిర్వహించనున్న బోనాల పండుగ సందర్భం గా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు కోరారు. ప్రజల సహకారంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాల ని,రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు శనివారం అధికారులను ఆదేశించారు. సున్నితమైన ప్రాంతాల్లో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, సమర్థవంతమైన సిబ్బందిని బందోబస్తులో ఉంచాలని సూచించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూ హిక వేడుకల వంటి కార్యక్రమాల బందోబస్తు సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. అన్ని ప్రముఖ దేవాలయ ప్రాంగణాల్లో వాహనాల నంబర్ ప్లేట్ల చెకింగ్, పత్రాల చెకింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రదేశాల్లో బాంబు తనిఖీ బృందాల ద్వారా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. మత కల్లోలాలు రెచ్చగొట్టే పాత నేరస్తుల మీద నిఘా వేసి ఉంచాలని, వారు ఎటు వంటి నేరాలకు పాల్పడ కుండా చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు.

# జ్యోతిబాపూలే పాఠశాలలో వైద్యశిభిరం



ఖానాపురం **(గౌతమ్ న్యూస్):** ఖానాపురం మండలం ఐనపల్లిలో జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులకు ఖానాపురం పిహెచ్ సీ అద్వర్యంలో వైద్యశిభిరం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు సాధారణ జలుబు దగ్గు జ్వరం ఇతర అనారోగ్య సమస్యలకు పరీక్షించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా దోమల వల్ల మలేరియా డెంగ్యూ వ్యాధులు వస్తాయని జాగ్రత్తగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,వ్యక్తిగత పరిశు భ్రత వల్ల స్కిన్ డిసీజెస్ రాకుండా ఉంటాయని, కలుషిత నీరు ఆహారం వల్ల వాంతులు ,విరేచనాలు అవుతాయి. వేడిగా ఉన్న ఆహార పదార్థాలు, కాచి చల్లార్చిన నీరు త్రాగాలని కోరారు . జ్వరం ఉన్న వారికిమలేరియా ఆర్ డీటీ కిట్ ద్వారా పరీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలోమెడికల్ ఆఫీసర్ డాక్టర్ . జ్యోతి,హెల్త్ సూపర్వైజర్ రామలింగయ్య హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ ,స్కూల్ హెల్త్ సూపర్వైజర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఐసీడీయస్ ఆర్ జె డి కార్యాలయం లో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ డిప్యూటేషన్ రద్దు చేయాలి



### తుడుందెబ్బ డిమాండ్

హన్మకొండ(గౌతమ్ న్యూస్): హన్మకొండ లోని ఐసీడీయస్ ఆర్ జె డి కార్యాలయం లో ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం ఐసీడీయస్ కార్యాలయం నుండి డిప్యూటేషన్ పై కొనసాగుతూ ఇక్కడి కార్యాలయం ను భ్రష్టు పట్టిస్తూ అవినీతి అక్రమాల తో పాటు లంచాలకు తెగబడి ఈ కార్యాలయం పరిధిలో పని చేసే అధికార యంత్రాంగం ను తీవ్ర మనోవేదనకు గురి చేస్తూ ఉన్నతా అధికారి అయిన ఆర్ జె డి కి తప్పుడు సమాచారం ఇస్తూ అధికారి పేరిట వసూళ్లకు పాల్పడుతూ ఇష్టా రాజ్యాంగ తన కు ఎవరు ఎదురు లేరనే అహంకారం తో వికృత చేష్టలకు పాల్పడుతున్న శ్రీరామ్ శెట్టి విద్యా సాగర్ ఐసీడీయస్ %ూణ% హన్మకొండ కార్యాలయం లో పని చేస్తున్న సమయం లో కూడ అక్రమ సంపాధనే ధ్యేయంగా ఉన్నత అధికారికి పేరిట అనేక రకాలుగా దోపిడీ చేసి పత్రికల్లో కూడ ఎక్కడం జరిగిందని అవినీతి పరుడైన విద్యాసాగర్ ను కార్యాలయం లో కొనసాగితే కార్యాలయం ప్రతిష్ట దెబ్బతింటుందని అందుకే ఆయన డిప్యూటేషను తక్షణమే రద్దు చేయించి ఆయన స్థానంలో లో చిత్త శుద్ధి తో పని చేసే అధికారిని నియమించాలని హన్మకొండ ఆర్ జె డి కి మెమో రాండం ఇవ్వడం జరిగింది ఇందుకు గాని ఆర్ జె డి గారు చర్యలు తీసుకుంటామని తెలియ చేశారని విద్యాసాగర్ డిప్యుటీషన్ ను రద్దు చేయని యడలకార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చెపడుతామని తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి హెచ్చరించారు కార్యక్రమం లో సురేందర్,ప్రసాద్ లు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో కొత్త వైరస్... తీసుకోవాల్సిన జాగ్రత్తలివే

### ఎక్స్ వేదికగా భాగ్యనగరవాసులను అప్రమత్తం చేసిన జీహెచ్ఎంసీ

హైదరాబాద్(గౌతమ్ న్యూస్): హైదరాబాద్ నగరంలో మరో వైరస్ విజృంభిస్తోంది. వేగంగా వ్యాపించే నోరో వైరస్‌పై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ నగరవాసులను అప్రమత్తం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా జీహెచ్ఎంసీ పలు సూచనలు జారీ చేసింది. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై భాగ్యనగరవాసులకు సూచనలు చేసింది. 'నోరో వైరస్ వ్యాధితో జాగ్రత్త!! కలుషిత నీరు, ఆహారం కారణంగా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది.' అని పేర్కొంది. చలిజ్వరం, వాంతులు, విరేచనాలు, నీరసం, కడుపు నొప్పి, డీహైడ్రేషన్ ఈ నోరో వైరస్ లక్షణాలు అని పేర్కొంది. ప్రస్తుతం నోరో వైరస్ కేసులు నగరంలోని యాకుత్‌పురా, మలక్ పేట, డబీర్‌పురా, పురానాహవేలీ, మొఘల్‌పురలతో పాటు పలు ప్రాంతాల్లో నమోదయ్యాయి. నోరో వైరస్ బారిన పడినవారు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు

చేతులను సబ్బుతో శుభ్రంగా కడగాలి. కాచి చల్లార్చిన, వడపోసిన నీటిని తాగాలి.,ఇంటిని, పరిసరాలను క్రిమిసంహారక మందులతో శుభ్రం చేసుకోవాలి.

## గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడి.. 12 మంది మృతి



గాజాపై ఇజ్రాయెల్ మారణహోమం సాగిస్తోంది. ఇప్పటికే గాజాను సర్వనాశనం చేసిన ఇజ్రాయెల్ సైన్యం.. యుద్ధాన్ని మాత్రం ఆపలేదు. శనివారం గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. గాజాలోని డెయిర్ అల్-బలాహ్‌లో నిరాశ్రయులైన ప్రజలకు ఆశ్రయం కల్పిస్తున్న పాఠశాలపై వైమానిక దాడి చేసింది. దీంతో చిన్నారులు, మహిళలు సహా 12 మంది దుర్మరణం చెందారు. అనేకమంది పాలస్తీనా ప్రజలు గాయపడినట్లుగా అధికారులు వెల్లడించారు. తాజాగా వైమానిక దాడిలో డజన్ల కొద్దీ ప్రాణనష్టం జరిగి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. చాలా మంది తీవ్రంగా గాయపడినట్లుగా స్థానిక వర్గాలు పేర్కొన్నాయి. సహాయ బృందాలు రంగంలోకి దిగి శిథిలాల నుంచి బాధితులను తీసి అల్-అక్సా ఆసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య పెరగొచ్చని పేర్కొన్నారు. అక్టోబర్ 7న హమాస్.. ఇజ్రాయెల్‌పై మెరుపుదాడికి పాల్పడింది. అంతే ఆ రోజు నుంచి ఇజ్రాయెల్ దాడులు చేస్తూనే ఉంది. ఇప్పటికే వందలాది మంది పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది గాయాలు పాలయ్యారు. ఇక లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. ఇంకోవైపు యుద్ధంపై చర్చలు జరుగుతూనే ఉన్నాయి. ఇదిలా ఉంటే ఇజ్రాయెల్ ప్రధాని నెతాన్యహు ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్‌తో భేటీ అయ్యాక.. మాజీ అధ్యక్షుడు ట్రంప్‌ను కూడా కలిశారు.

## అక్బరుద్దీన్ ఒవైసీని డిప్యూటీ సీఎం చేస్తా



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అక్బరుద్దీన్ ఒవైసీని వచ్చేసారి కొడంగల్ నుంచి పోటీ చేయించి గెలిపిస్తానని, కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనకు కొడంగల్ బీఫామ్ ఇచ్చి దగ్గరుండి నామినేషన్ వేయిస్తానని అన్నారు. అంతేకాకుండా అక్బరుద్దీన్ ఒవైసీని ఉపముఖ్యమంత్రిని చేస్తానన్నారు. పాతబస్తీలో మెట్రో రైలు నిర్మాణాన్ని చేపడుతామని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయంలో చాంద్రాయణగుట్టకు వచ్చి కాంగ్రెస్ పార్టీ కోసం ఓట్లు అడుగుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాతబస్తీ మెట్రో నిర్మాణం కోసం ఎల్ అండ్ టీతో చర్చలు జరుపుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. గత ప్రభుత్వం మెట్రో అవసరం లేని మార్గాల్లో మెట్రో నిర్మాణానికి టెండర్లు పిలిచారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఎల్బీ నగర్ నుంచి ఎయిర్ పోర్టుకు మెట్రో నిర్మిస్తుందన్నారు. పాతబస్తీని గత ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. అది ఓల్డ్ సిటీ కాదని ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. తాము వచ్చాక పాతబస్తీ మెట్రో ప్రాజెక్టు విషయమై రీడిజైన్ చేశామన్నారు. తాను ముఖ్యమంత్రి కాగానే పాతబస్తీ మెట్రోపై దృష్టి సారించానన్నారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ కొత్త రికార్డు ప్రైవేటీకరణకు సవాల్ విసురుతూ..!




విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్) సరికొత్త రికార్డు సృష్టించింది. ఓవైపు ఈ చారిత్రక ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తున్న వేళ.. ఆ అవసరం లేదని గుర్తుచేస్తూ తమ సామర్థ్యాన్ని చాటిచెప్పింది. స్టీల్ ప్లాంట్ స్థాపన నుంచి ఇప్పటివరకూ ఉక్కు ఉత్పత్తిలో రికార్డు సృష్టించింది. తాజాగా కేంద్రమంత్రి కుమారస్వామి సందర్శన తర్వాత ఈ రికార్డు నమోదు కావడం విశేషం. 1990లో పూర్తిస్థాయిలో ఉత్పత్తి ప్రారంభించిన తర్వాత ఇప్పటివరకూ 100 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసి వైజాగ్ స్టీల్ ప్లాంట్ అరుదైన రికార్డు అందుకుంది. ఇప్పటికే ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ ప్రైవేటీకరణ జాబితాలో చేరిన ఈ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో ప్లాంట్ ఈ రికార్డు అందుకోవడం విశేషం. కేంద్రం ఇప్పటికే ఈ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రక్రియను వాయిదా వేస్తూ వస్తున్న నేపథ్యంలో 100 మిలియన్ టన్నుల రికార్డుతో ఆలోచనలో పడాల్సిన పరిస్థితి. తాజాగా స్టీల్ ప్లాంట్ ను సందర్శించిన కేంద్రమంత్రి కుమారస్వామి ప్రధాని మోడీ ఈ ప్లాంట్ కు 300 మిలియన్ టన్నుల ఉత్పత్తి టార్గెట్ పెట్టారని తెలిపారు. ఈ ఏడాది 7.2 మిలియన్ టన్నుల టార్గెట్ తో పనిచేస్తున్న ఈ ప్లాంట్ లో రెండు ఫర్నేస్ లు మాత్రమే పనిచేస్తున్నాయి. ముడిచమురు కొరతతో ఇబ్బందులు పడుతున్న ఈ ప్లాంట్ 100 మిలియన్ టన్నుల రికార్డుతో తమ సత్తా ఇంకా తగ్గలేదని నిరూపించినట్లయింది. కేంద్రం సహకారం అందిస్తే తిరిగి పుంజుకునే అవకాశాలు ఉన్నట్లు దీంతో నిరూపణ అయింది.

## జగన్, ఢిల్లీలో ధర్నా దేనికోసం..!



ఒక దేశమైనా, ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, ప్రోత్సహించే ప్రభుత్వ విధానాలతో పాటు ప్రధానమైనది శాంతిభద్రతల పరిరక్షణ. తమ పరిశ్రమలు, వ్యాపారాలు నిరాటంకంగా సాగుతాయని, తమ పెట్టుబడులకు రక్షణ ఉంటుందనే నమ్మకం ఉన్నచోటే పెట్టుబడిదారులు పెట్టుబడులు పెడతారు. ప్రభుత్వ విధానాలు సక్రమంగా లేకపోయినా, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని అనుమానం వచ్చినా వారు నిస్సంకోచంగా మరో ప్రాంతానికి తరలిపోతారు. డెబ్బయ్యవ దశకంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే రాజధాని హైదరాబాద్‌లో తరచుగా మతకల్లోలాలు జరగడం వలన అభివృద్ధికి ఆటంకం కలిగింది. కానీ 1983లో ఎన్టీఆర్ సారథ్యంలోని తెలుగుదేశం ప్రభుత్వం మతకల్లోలాలను, ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేసి శాంతిభద్రతలను కాపాడటం వలన హైదరాబాద్ నగరానికి రాష్ట్రం నలుమూలల నుండి వలసలు మొదలైనాయి. తదుపరి చంద్రబాబు నాయుడు శాంతిభద్రతల పరిరక్షణకు ఇచ్చిన ప్రాధాన్యత, ఐటి రంగ అభివృద్ధికి చేసిన కృషిని తరువాత వచ్చిన ప్రభుత్వాలు కూడా కొనసాగించడం వలన ఈరోజు హైదరాబాద్ దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలను ఆకర్షించి తెలంగాణా రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి చోదకశక్తిగా రూపుదిద్దుకుంది.

### వైసీపీ హయాంలో..

యాభై రోజుల టీడీపీ పాలనలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం అయ్యిందని 36 రాజకీయ హత్యలు, 35 రాజకీయ ప్రేరేపిత ఆత్మహత్యలు, 300 మందిపై హత్యాయత్నాలు, 1050 పైగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల ధ్వంసంతో ఏపీ అంటే హత్యలు, అత్యాచారాలు, రాజకీయ కక్షలతో చేస్తున్న దాడులు, విధ్వంసాలకు చిరునామాగా మారిందని నిరాధారంగా జగన్మోహన్ రెడ్డి ప్రచారం చేశారు. దీనిపై రాష్ట్ర పోలీసు శాఖ స్పందిస్తూ జూన్ 4 నుండి రాష్ట్రంలో రాజకీయ కారణాలతో జరిగిన హత్యలలో మృతిచెందిన నలుగురిలో ముగ్గురు టీడీపీ, ఒకరు వైసీపీకి చెందిన వారని స్పష్టం చేసింది. నిజానికి సిటిజెన్స్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రిపోర్ట్ ప్రకారం జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు వంటి సంఘటనల్లో ఆంధ్రప్రదేశ్ 2,375 ఘటనలతో (2021) దేశంలో 7వ స్థానంలో ఉంది. జాతీయ స్థాయిలో ఎస్సీ, ఎస్టీలపై 33.7 శాతం క్రైం రేటు నమోదైతే.. గత ప్రభుత్వంలో 37.5 శాతం ఉందని తేల్చింది. ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం, రాజకీయ హత్యల విషయంలో 2022లో 16 హత్యలు, 244 రాజకీయ ప్రేరేపిత దాడులతో ఆంధ్రప్రదేశ్ దేశంలో బిహార్, జార?ండ్ రాష్ట్రాల తరువాత 3వ స్థానంలో నిలిచింది. 2020-2022 వరకు మహిళలపై 60,344 దాడులు, 621 మానభంగం హత్య కేసులు, 300 పైగా హత్యా ఘటనలు జరిగాయి. సుమారు పది వేల మంది మహిళల ఆచూకీ లభ్యం కాలేదని కూడా నివేదిక తెలిపింది. ఇవి కాకుండా ఎంపీ రఘురామకృష్ణం రాజుపై జరిగిన 'కస్టోడియల్ టార్చర్' డ్రైవర్ సుబ్రమణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు ఉదంతం, విజయనగరం జిల్లాలో జరిగిన ఉపాధ్యాయుడు కృష్ణ దారుణ హత్యతో పాటు సుమారు 2868 టీడీపీ నాయకులపై జరిగిన దాడులు, హత్యలకు జగన్ బాధ్యుడని టీడీపీ తీవ్రంగా తప్పు పడుతోంది. కేవలం ఆంధ్రప్రదేశ్ పరపతిని దెబ్బతీయాలని చేస్తున్న ప్రయత్నం తప్ప జగన్ పాలనలో శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా దిగజారడంతో పాటు రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తి స్వాతంత్ర్యం ప్రశ్నార్థకం అయినప్పుడు రాష్ట్రపతి పాలన విధించారా? అని టీడీపి నాయకులు ప్రశ్నిస్తున్నారు.

### ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడం కోసం..

ఏదేమైనా రాష్ట్రంలో కక్షలు, కార్పణ్యాలు లేని ప్రశాంతమైన వాతావరణం ఏర్పడటానికి అన్ని రాజకీయ పక్షాలు కృషి చేయాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకపక్షంతో పాటు నిర్మాణాత్మకంగా, సునిశితంగా వ్యవహరించాల్సిన గురుతరమైన బాధ్యత ప్రతిపక్షం మీద కూడా ఉంటుంది. కానీ ప్రస్తుత రాజకీయ పార్టీలు ఈ మౌలిక ప్రజాస్వామ్య సూత్రాన్ని విస్మరిస్తున్నారు. విభజన సమస్యలు, దిగజారిన ఆర్థిక వ్యవస్థ వలన ఇబ్బందులు పడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడానికి ఇటీవల కొలువుదీరిన చంద్రబాబు ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోంది. ఏపీ అంటే అమరావతి, పోలవరం అనే దృష్టితో కార్యాచరణ చేపట్టడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వంలో తనకున్న పలుకుబడితో కేంద్ర బడ్జెట్లో అమరావతి కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.15,000 కోట్లు, పోలవరం నిర్మాణం పూర్తి చేయడానికి అవసరమైన మొత్తం నిధులు ఇస్తామన్న హామీ, వెనుకబడిన 8 ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి సాధించడం హర్షణీయం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే విధంగా పారిశ్రామిక వేత్తలతో స్వయంగా ముఖ్యమంత్రి సంప్రదింపులు జరుపుతున్నారు. ఇటువంటి తరుణంలో మరింతగా రాష్ట్రానికి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేయవలసిన ప్రతిపక్ష నాయకులు వై.ఎస్ జగన్ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదు కాబట్టి రాష్ట్రపతి పాలన విధించాలనే డిమాండ్‌తో ఢిల్లీలో ధర్నా చేయడం విచారకరం, బాధ్యతారాహిత్యం. గత ఐదేళ్లల్లో ప్రతిపక్షాలు 'రాజ్య హింస'ను అనుభవించారనేది కాదనలేని సత్యం. అయితే రాష్ట్రంలో కక్ష సాధింపులకు తావు ఉండకూడదని, అదే సమయంలో తప్పు చేసిన వాళ్లను న్యాయబద్ధంగా శిక్షిస్తామని. టీడీపీ కూటమి నాయకులు కూడా సంయమనం పాటించాలని శాసనసభలో చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటన ఆహ్వానించదగింది. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడం, పరిశ్రమల స్థాపన ద్వారా ఉద్యోగ కల్పన ప్రధాన లక్ష్యాలుగా సాగుతున్న ముఖ్యమంత్రి విధానాలు అప్రతిహతంగా సాగాలంటే అందరి సహకారం అవసరం.

## పన్ను స్లాబ్‌ల మార్పు ఒక మాయ!

భారత ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారుల, రాజకీయ నాయకుల ప్రయోజనాలకు ఏమాత్రం భంగం కలగకుండా అన్ని ప్రయోగాలు చేస్తోంది. అదే సమయంలో మధ్య తరగతి ప్రజలైన ఉద్యోగుల్ని నడ్డి విరిచేందుకు ఏమాత్రం వెనకాడటం లేదు. వాస్తవానికి ఉద్యోగులు చేసిన పనికి చెల్లించే వేత నంపై పన్నులు ఎందుకు? ఆదాయం అంటే ఏంటి? ఈ వర్గాల నుండి ఎంత వసూలు చేస్తు న్నారు? ఈ లెక్కల్లో పారదర్శకత లోపించింది. జీతంలో మిగులునే ఆదాయం అనాలి. జీతంలో కుటుంబ జీవన అవసరాలు పోగా మిగిలినదే కదా ఆదాయం అంటే! జీతంలో కొనుగోలు చేసే ప్రతి వస్తువుకు పన్ను చెల్లిస్తుండగా మరో పన్ను ఏంటి? అయినా గ్రాస్ ఆదాయం ఎలా అవుతుంది. ఉద్యోగులకు మాత్రమే ఆదాయం వస్తుందా? కోట్లు ఆర్జించే మిగిలిన సంపన్న వర్గాలకు ఈ సిద్ధాంతం, ఈ సూత్రీకరణ వర్తించదా?




### పన్ను స్లాబులు..

కేంద్ర ఆర్థిక మంత్రి మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉద్యోగ వర్గాలకు ఎలాంటి ప్రయోజ నం లేదు. కేవలం కొత్త పన్ను విధానం కింద స్టాండర్డ్ డిడక్షన్ 50 నుంచి 75 వేలకు మాత్రం పెంచారు. అంతకు వినా చేకూరిన ప్రయోజనం శూన్యం! ఆ పెంపు ఒక ఏడాదిలో డి.ఏ ద్వారా అందే మొత్తాన్ని మింగేస్తుంది.

రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు 5 శాతం,రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు 10 శాతం,రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు 15%,రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు 20%,రూ.15 లక్షలకు మించి ఆదాయంపై 30% పన్ను

### అంతా జేబుకు కన్నం వేసే ప్రక్రియే..!

కొన్ని ప్రాంతాల్లో మామిడి పండ్లు అమ్మేవాళ్ళు "ఆజ్ కా ఆమ్ మిట్టా, కల్ కా ఆమ్ కట్టా" అని అరుస్తుంటారు. దీనర్థం "నిన్నటి మామిడి పండ్లు చేదు, ఈరోజు పండ్లు తీపి" అని. తమ వద్ద ఉన్న పండ్లు రేపటి రోజుకు మిగలకుండా ఈరోజు సరుకును ఈరోజే అమ్ముకునే వ్యాపారి పరమార్థమది. వ్యాపారి ఒకరే! ధర ఒకటే... అవే సందుల్లో, అవే వీధుల్లో అమ్మే కాయలూ అవే, కాయల లెక్కన అమ్మినా, బరువు లెక్కన తూకం వేసి విక్రయించినా తాను పొందాలనుకునే లాభాన్ని వ్యాపారి ఒడిసి పట్టుకుంటాడు. కాకపోతే రోజు మారుతుంది. పాలకులు వారే, పాలితులూ ఒకరే... మారింది స్కీమ్ మాత్రమే. ఆదాయ పన్ను లెక్కించే ఆర్థిక శాఖలోని గణికులు కూడా అంతే! శ్లాబులు కుదించినా, కొత్త చిట్కాలతో మదించినా జేబుకు కన్నం వేసి ప్రక్రియ ఒక్కటే! ఆయా ప్రభుత్వాలు చెప్పినట్లు వినాల్సిందే. ఇంచుమించు 8 దశాబ్దాల స్వాతంత్ర కాలంలో ఉద్యోగ వర్గాలను సంతోషపెట్టిన దాఖలాలు లేవు. ఎటుతిరిగీ ఏడాదికి ఒక నెల రోజులు లేదా అంతకు పెచ్చు ఉద్యోగి జీతం నుంచి పన్ను రూపంలో గుంజుకునే పన్ను విధానాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ప్రత్యే కించి గడిచిన పదేళ్ల కాలంలో ఈ దోపిడీ కొత్త మొగ్గలు తొడిగింది. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల జీతంలో 50 శాతం పన్నులు కట్టడానికే సరిపోతోంది. కనీసం బ్యాంకుల్లో వ్యక్తిగత రుణం తీసుకున్నా జీఎస్టీ చెల్లించాల్సి రావడంలో ఎంత దోపిడీ దాగివుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

### విదేశీ రుణాల కోసం వేలం వెర్రిగా..

ఉద్యోగులకు ఏడాదికి వచ్చే ఒక ఇంక్రిమెంటూ, ఆర్నెల్లకోసారి ధరల పెరుగుదలకు అనుగుణంగా అందించే కరువు భత్యం వస్తుంది. అయితే అంతేమేర ఆదాయపన్ను చెల్లింపులోకి చేరు తోంది. ఆదాయపు పన్ను చెల్లింపులు దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచాలనే లక్ష్యం నామమాత్రమే. సుస్థిర అభివృద్ధి జరగాలంటే పెద్దఎత్తున పెట్టుబడులు కావాలి. ఆ పెట్టుబడులను పన్ను చెల్లింపుదారుల నుండి సునాయాసంగా సేవింగ్స్ రూపంలో పోగు చేసుకునే అవకాశం ఉంటుంది. అలా సేకరించే మొత్తాలకు పరిమితిని రద్దు చేస్తే స్థిరమైన ఆర్థిక వ్యవస్థకు పునాదులు ఏర్పడతాయి. కానీ ఆ దిశగా ఆలోచించడం మానేసి విదేశీ రుణాలకోసం వేలం వెర్రిగా ఎగబడటం ప్రభుత్వాలకు నిత్యకృత్యమైంది. అది కూడా అధిక వడ్డీలకు. అది కూడా దేశంలోని ఆస్తుల పూచీకత్తు మీద.

### ఉద్యోగులకు మిగిలేది బిక్కమొహమే!

ప్రజారుణం, బాహ్య రుణం, అంతర్గత రుణం మొత్తం కలిపి 151 లక్షల కోట్లు అని గణాంకాలు చెబుతున్నాయి. ఈ రుణాలపై చెల్లించే వడ్డీ జీడీపీలో 30% కంటే ఎక్కువగా వుంది. వడ్డీ చెల్లింపు రూ. 10.80 లక్షల కోట్లు లేదా ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ వ్యయంలో 24%గా అంచనా వేశారు. దేశ బడ్జెట్ ప్రశ్నించే స్థాయికి చేరింది. గణనీయమైన అభివృద్ధి సాధిస్తున్నామని సగర్వంగా చెబుతున్నా ప్రభుత్వం సదరు అభివృద్ధిని అందుకుంటున్న వారి సంఖ్యను కూడా బేరీజు వేయాలి. తక్కువ వడ్డీకి లభించే సామాజిక సేవింగ్స్‌ను పెంచుకోవడం ప్రభు త్వాల బాధ్యత. ప్రభుత్వ పథకాల ద్వారా ఉద్యో గుల కుటుంబాలకు ఇసుమంత వర్తింపు అవకా శం లేదు. 30 నుంచి 40 నలభై సంవత్సరాల సేవల అనంతరం కూడా ప్రభుత్వాల దోపిడీ విధానాల వల్ల వారు కనీస ఆర్థిక స్థిరత్వం లేక బిక్కమొహంతో ఇంటి ముఖం పడుతున్నారు.

### సున్నకు సున్న హళ్లికి హళ్లి!

ఎన్ని స్కీములు మార్చినా, ఎన్ని స్లాబులు వచ్చినా, ఎన్ని వ్యవస్థల రూపకల్పన జరిగినా ఉద్యోగ వర్గాలకు ఒనగూరే ప్రయోజనం శూన్యం. ఎన్ని ప్రతిపాదనలు వచ్చినా, ఎన్ని ప్రాతినిధ్యాలు చేసినా, ఉద్యమాలకు వెళ్లే ఉద్యోగులకు మిగిలే ది, అలసట, కంఠశోష! ఇదిలా వుండగా ఉద్యోగులకేదో కోట్ల ఆదాయం వచ్చే విధంగా బడ్జెట్ రూపకల్పన జరిగినట్లు ప్రభుత్వ అనుకూల మీడియా గోబెల్స్ ప్రచారం చేయడం దురదృష్టకరం. ఉద్యోగి 12 నెలల కాలంలో అందుకున్న జీతంలో ప్రతి నెలలోనూ 7 రోజుల జీతాన్ని నిఖార్సుగా ప్రభుత్వానికి వెనక్కి కట్టాల్సిందే! అది కూడా ఏ నెలకానెల ముందస్తుగా!

## త్రివర్ణ పతాకపు స్ఫూర్తి చాటాలి!




డెబ్భై ఐదు సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో అణు పరీక్షలు, చంద్రయాన్, మంగళయాన్ వంటి ప్రయోగాల ఫలితాలతో శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెంది అగ్రదేశాలకు దీటుగా మనం ఎదిగాం. త్వరలోనే గగన్‌యాన్ ప్రయోగంతో నూతన చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నాం. క్రికెట్ ఆటతో, విన్నూతనమైన సినిమాలతో విశ్వ వేదికలపై మన సత్తాను చాటాం. కానీ మనమంతా ఆందోళన చెందుతున్నది, 145 కోట్ల జనాభా కలిగిన దేశంలో మనం సాధించిన నోబెల్ బహుమతులు, ఒలింపిక్ పతకాల సంఖ్య గురించే.. జూలై 26 నుంచి ఆగస్టు 11 వరకు త్వరలో పారిస్‌లో జరగనున్న విశ్వ క్రీడా సంగ్రామం ఒలింపిక్స్ పోటీలకు ఈ సారి మన దేశం నుంచి 117 మంది అథ్లెట్లు మనదేశ త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించడానికి మనందరి ఆశలు, బాధ్యతను మోస్తున్నారు. టోక్యో ఒలింపిక్స్‌లో ఏడు పతకాలు సాధించిన మనదేశం, ఈసారి డబుల్ డిజిట్ పతకాలపై ఆశలు పెట్టుకున్నాం. ఈసారి కేంద్ర ప్రభుత్వం కూడా ఒలింపిక్స్ కోసం 'టార్గెట్ ఒలింపిక్ పోడియం' పేరుతో ప్రత్యేక పథకం ప్రారంభించి నైపుణ్యం, ప్రతిభ గల యువక్రీడాకారులను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ స్థాయిలో మన ఆటగాళ్లకు శిక్షణ ఇప్పించి విశ్వ సమరానికి సిద్ధం చేశారు.

### బ్రిటిష్ పాలన కాలంలోనే..

ఒకసారి మన ఒలింపిక్స్ పోటీలకు సంబంధించిన చరిత్రను గమనిస్తే.. అరకొర వసతులతో, ఆకలి బాధలతో బ్రిటిష్ పాలన కాలంలోనే మన జాతీయ క్రీడ హాకీలో స్వర్ణయుగం చూశాం. ప్రముఖ దిగ్గజ ఆటగాడు ధ్యాన్ చంద్ హయాంలో వరుసగా 1928, 1932, 1936 ఒలింపిక్స్‌లో మన హాకీ టీం మూడు స్వర్ణాలు గెలిచింది. తర్వాత రాను రాను హాకీలో మనస్థాయి తగ్గింది. చివరిసారి మళ్లీ టోక్యో ఒలింపిక్స్‌లో హాకీలో కాంస్య పతకం సాధించాం. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో షూటింగ్ విభాగంలో అభినవ్ బింద్రా స్వర్ణ పతకపు మెరుపులతో స్ఫూర్తిగా నిలిచాడు. టోక్యో ఒలింపిక్స్‌లో జావెలిన్ త్రో విభాగంలో నీరజ్ చోప్రా అథ్లెటిక్స్ చరిత్రలో తొలి పసిడి పతకాన్ని సాధించి నేటి ఆధునిక భారతయువతరానికి ఆదర్శమయ్యాడు. అలాగే మన తెలుగు అమ్మాయి పీ.వీ.సింధు బ్యాడ్మింటన్‌లో రెండు పతకాలు గెలిచి నేడు స్వర్ణ పతకమే లక్ష్యంగా పారిస్‌లో అడుగుపెట్టనుంది.

### సరైన ప్రోత్సాహం లేకపోవడంతో..

కేవలం లక్షల సంఖ్యలో జనాభా కలిగి, సరైన వసతులు లేకున్నా.. ఆకలి, నిరుద్యోగం, నిరక్షరాస్యత వంటి మహమ్మారులతో పోరాడుతున్న చిన్న చిన్న దేశాల ఆటగాళ్లు స్వర్ణాలు గెలుస్తున్నారు. జమైకా దేశం తరపున ఉస్సేన్ బోల్ట్ పరుగుపందెంలో పసిడి కాంతులతో చూపిన ప్రతిభ యావత్ ప్రపంచాన్నే ఆశ్చర్యపరిచింది. మన విద్యావ్యవస్థలో ఆటలు అంతర్భాగం అయినప్పటికీ సరైన మైదానాలు, వసతులు లేక, సరైన ప్రోత్సాహం కాగితాలకే పరిమితం అయ్యింది. యువతరం కూడా 'ఆటలు మనకు అన్నం పెట్టవు కదా..!' అనే ధోరణిలో బతుకాటలో, ఉద్యోగవేటలో జీవితాలను నెట్టుకొస్తున్నారు. ఇక ప్రతిభ, నైపుణ్యాలను కలిగి వున్న యువతను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వాలు రాజకీయంతో ఆటలు ఆడిస్తున్నాయి. ఏదేమైనా ఆటల్లో మనదేశం రాణించాలంటే మన ఆలోచనలు, విద్యా సంస్థల దృక్పథాలు, ప్రభుత్వాల విధానాలు ఇలాంటివి చాలా మారాల్సిందే. మనమంతా మార్చుకోవాల్సిందే. ప్రతిభా నైపుణ్యాలు కలిగిన ఆటగాళ్లకు అవార్డులతో పాటు, ఆర్థిక సాయం అందించి జీవన భరోసా కలుగజేస్తే మళ్లీ మనం ఒలింపిక్స్ లాంటి పోటీల్లో అగ్రదేశాలకు దీటుగా ఎదగగలం.

### ప్రపంచానికి దిక్సూచి కావాలి!

ఎన్ని సమస్యలు, సవాళ్లు మన ముందు ఉన్నా ఇప్పుడు మనదేశం నుంచి పారిస్‌కు వెళ్తున్న క్రీడాకారులకు మనమంతా నైతిక మద్దతు, ప్రోత్సాహం అందిద్దాం. ఈ ఒలింపిక్స్‌లో మన తెలుగు రాష్ట్రాల నుంచి 8 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు. నిఖత్ జరీన్, ఆకుల శ్రీజ, ఇషా సింగ్, పీ.వీ సింధు, సాత్విక్, దండి జ్యోతిక శ్రీ, బొమ్మ దేవర ధీరజ్‌లు ఒత్తిడి అధిగమిస్తూ చివరివరకు పోరాడి తమ పతకాల వెలుగుతో మన త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాలని మనమంతా ఆశిద్దాం. రంగం ఏదైనా ఈ ప్రపంచానికి భారతదేశం దిక్సూచి కావాలి. ఆల్ ది బెస్ట్ ఇండియా.